# పనుల కోసం....పవన్ వద్దకు పరిటాల సునీత.

.....డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ను కలిసిన ఎమ్మెల్యే పరిటాల సునీత

.....తాగునీరు, రోడ్ల నిర్మాణాల కోసం వినతి పత్రం అందజేసిన సునీత.

.....మంత్రులు లోకేష్, రాంప్రసాద్ రెడ్డి, జనార్ధన్ రెడ్డిలతో కూడా భేటీ.

.....నియోజకవర్గంలోని సమస్యల్ని వివరించి నిధులు ఇవ్వాలని కోరిన సునీత.

....సానుకూలంగా స్పందించిన పవన్ కళ్యాణ్, ఇతర మంత్రులు



సీమ వార్త
తెలుగు దినపత్రిక
అనంతపురం జిల్లా/ సత్యసాయి (పుట్టపర్తి) జిల్లా
పేజీలు : 4
బుధవారం 25 ఫిబ్రవరి 2026

# జనంలో ఉద్యమంలా... జనసేన "ఉద్యమి "!

గుత్తి పట్టణంలో టీ కేఫ్ లో సామాన్యుల మధ్యలో క్రియాశీలక సభ్యత్వ నమోదు

"ఉద్యమి" లోగోను ఆవిష్కరించిన జనసేన శ్రేణులు.

సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని బాధ్యతగా ముందుకు తీసుకెళ్దాం.

గుంతకల్ నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త వాసగిరి మణికంఠ.

...క్రియాశీలక సభ్యత్వం - భద్రమైన భవితవ్యం.






గుత్తి ఫిబ్రవరి 24 సిమ వార్త.

గుత్తి పట్టణంలో జనసేన పార్టీ నాయకులు ఈనెల 26వ తారీకు నుండి మార్చి పదో తారీకు వరకు జరుగు క్రియాశీలక సభ్యత్వ నమోదు సన్నాక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గుంతకల్ నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త వాసగిరి మణికంఠ మాట్లాడుతూ జనసైనికులకు, వీరమహిళలకు అండగా నిలిచేందుకు, వారి జీవితాలకు, కుటుంబాలకు రక్షణ కల్పించాలనే ఉద్దేశంతో, వారిని కొత్తతరం నాయకులుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో జనసేన "ఉద్యమి" సభ్యత్వ నమోదు కార్యక్రమానికి జనసేన పార్టీ అధినేత కొణిదల పవన్ కళ్యాణ్ శ్రీకారం చుట్టారు.కేవలం సభ్యత్వం వల్ల ?5 లక్షల ప్రమాద బీమా మాత్రమే కాకుండా, వారికి నాయకత్వ అవకాశాలు కల్పించే అవకాశాలు ఈ ఉద్యమి సభ్యత్వం కల్పించనుంది. కావున గుంతకల్ నియోజకవర్గంలోని మూడు (పామిడి, గుత్తి, గుంతకల్) మండలాల్లోని జనసేన శ్రేణులు ఈ ప్రతిష్టాత్మకమైన కార్యక్రమంలో భాగస్వాములు అయ్యి రాష్ట్ర పునర్నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్న జనసేన పార్టీనీ ఆదరించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ గుత్తి పట్టణ అధ్యక్షుడు పాటిల్ సురేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి - మిగతా3లో

## గొల్లపల్లి రిజర్వాయర్ ఇక టూరిస్ట్ జోన్..!!

.....గొల్లపల్లి రిజర్వాయర్లో పర్యాటక రంగ అభివృద్ధికి శ్రీకారం.





పెనుగొండ ఫిబ్రవరి 24 సీమ వార్త.

ప్రసిద్ధ గొల్లపల్లి రిజర్వాయర్ వద్ద పర్యాటక సౌకర్యాల కల్పనలో భాగంగా జిల్లా పర్యాటక అధికారి కె.ఎన్. నరసయ్య మరియు వారి బృందం మంగళవారం క్షేత్రస్థాయిలో స్థల పరిశీలన చేపట్టారు.రిజర్వాయర్లో పర్యాటకులను ఆకర్షించేందుకు బోటింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేసే అవకాశాలను అధికారులు పరిశీలించారు. పర్యాటకులు బస చేసేందుకు వీలుగా అత్యాధునిక రిసార్టులు, గదుల నిర్మాణానికి అనువైన స్థలాలను గుర్తించారు. ప్రకృతి రమణీయతతో అలరారుతున్న ఈ ప్రాంతాన్ని జిల్లాలోనే ఒక ప్రధాన పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలనేది ప్రభుత్వ లక్ష్యం. ఈ కార్యక్రమంలో టూరిజం సిబ్బంది మరియు స్థానిక అధికారులు పాల్గొని, రిజర్వాయర్ వద్ద ఉన్న మౌలిక సదుపాయాల గురించి చర్చించారు. త్వరలోనే దీనికి సంబంధించిన సమగ్ర నివేదికను ప్రభుత్వానికి సమర్పించనున్నట్లు అధికారులు తెలిపారు.

## అసెంబ్లీ ఆటలో..."సింధూర" తిలకం..!!

.....ఏపీ స్టేట్ లెజిస్లేటివ్ స్పోర్ట్స్ మీట్ 2026 క్రీడల్లో అద్భుతంగా రాణించిన... ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి.







పుట్టపర్తి డెస్క్ ఫిబ్రవరి 24 సీమ వార్త.

ఏపీ స్టేట్ లెజిస్లేటివ్ స్పోర్ట్ మీట్ 2026 లో ఎమ్మెల్యే ఎమ్మెల్సీలకు మూడు రోజులు పాటు విజయవాడ వేదికగా ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో మంగళవారం సాయంత్రం మహిళా ఎమ్మెల్యేలకు నిర్వహించిన క్రీడల పోటీల్లో పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే సింధూర రెడ్డి అద్భుతంగా రాణించారు. పరుగు పందెంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తో పాటు మిగతా మహిళా ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలతో నిర్వహించిన వారిలో గ్రీష్మ ,శ్రావణి ,భూమా అఖిలప్రియలు పోటీపడ్డారు. ఈ పరుగు పందెంలో మొదటి స్థానం మహిళా ఎమ్మెల్సీ గ్రీష్మ ,రెండవ స్థానంలో పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి నిలిచారు. టగ్ ఆఫ్ వార్ క్రీడలో డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు నాయకత్వంలో ఆడిన ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీల జట్టు విజయం సాధించింది. ఈ విజయం సాధించిన క్రీడా జట్టులో పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కూడా ఉన్నారు.

# ప్రజా సమస్యలపై మంత్రి సత్య కుమార్ యాదవ్ దృష్టి వెంటనే చర్యలు





- పోలీసు కాలనీ ప్రజలకు ఉపశమనంద పార్కు సమస్యలపై చర్యలు
- ప్రజా ఫిర్యాదులకు తక్షణ స్పందన పార్కు సమస్యలపై హరీష్ బాబు ప్రత్యక్ష పరిశీలన

**ధర్మవరం, ఫిబ్రవరి 24 సీమ వార్త** :ధర్మవరం పట్టణంలోని పోలీసు కాలనీలో ఉన్న శ్రీ నేతాజీ సుభాష్ చంద్రబోస్ మునిసిపల్ పబ్లిక్ పార్క్ అభివృద్ధి, శుభ్రత మరియు ప్రాథమిక సదుపాయాల మెరుగుదలపై మంత్రి సత్య కుమార్ యాదవ్ కార్యాలయానికి కాలనీ ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులపై వెంటనే చర్యలు ప్రారంభమయ్యాయి. ప్రజా సమస్యలపై స్పందనలో భాగంగా, ప్రజలకు మెరుగైన వసతులు కల్పించాలనే లక్ష్యంతో మంత్రి నియోజకవర్గ ఇన్‌చార్జ్ హరీష్ బాబు మంగళవారం పార్కును సందర్శించి సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పార్కులో పేరుకుపోయిన చెత్త, పాడైపోయిన విద్యుత్ దీపాలు, చిన్నారుల ఆట పరికరాల కొరత, వాకింగ్ ట్రాక్ సరిగా లేకపోవడం వంటి సమస్యలను గుర్తించారు. అలాగే పార్కులో శ్రీ శివాజీ మహరాజ్ విగ్రహం ఏర్పాటు, చిన్నపిల్లల కోసం రంగులరాట్నం, ఫైబర్ ఉయ్యాలలు వంటి వినోద సదుపాయాలు ఏర్పాటు చేయాల్సిన అవసరాన్ని ప్రజలు వినిపించినట్లు తెలిపారు. పార్కు పరిసరాల్లో పేరుకుపోయిన చెత్తను తక్షణమే తొలగించేందుకు హరీష్ బాబు మున్సిపల్ కమిషనర్ మరియు సానిటరీ ఇన్‌స్పెక్టర్‌తో మాట్లాడి వెంటనే శుభ్రత చర్యలు చేపట్టాలని సూచించారు. పార్కులో పాడైపోయిన లైట్ల స్థానంలో కొత్త లైట్లు ఏర్పాటు చేయించేందుకు విద్యుత్ శాఖ అధికారులతో కూడా చర్చించారు. అదేవిధంగా పోలీసు కాలనికి వెళ్లే ప్రధాన రహదారిలో మున్సిపాలిటీ ఇచ్చిన రెండు నీటి కనెక్షన్ల వద్ద వాటర్ చాంబర్లు ఏర్పాటు చేయాల్సిన అవసరాన్ని గుర్తించి సంబంధిత అధికారులకు తగిన సూచనలు ఇచ్చారు. మిగిలిన అభివృద్ధి పనులు, పార్కు సదుపాయాల విస్తరణ మరియు ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల ఏర్పాటుపై రాష్ట్ర వైద్య మరియు ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కారం కల్పిస్తామని హరీష్ బాబు తెలిపారు. ధర్మవరం నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ నిరంతరం పనిచేస్తున్నారు, ప్రజల నుంచి వచ్చిన ప్రతి అభ్యర్థనను గౌరవంగా పరిగణించి చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. పార్కు అభివృద్ధి, శుభ్రత, పిల్లల వినోద సదుపాయాల ఏర్పాటు, వాకింగ్ ట్రాక్ అభివృద్ధి మరియు ప్రాథమిక మౌలిక వసతుల మెరుగుదలపై త్వరలోనే స్పష్టమైన చర్యలు ప్రారంభమవుతాయని హరీష్ బాబు హామీ ఇచ్చారు. స్థానిక ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా పార్కును ఆధునిక సదుపాయాలతో అభివృద్ధి చేసి అందరికీ ఉపయోగకరమైన ప్రజా విశ్రాంతి కేంద్రంగా తీర్చిదిద్దేందుకు చర్యలు కొనసాగుతాయని తెలిపారు.

# రెండవ రోజు అంగన్వాడి హెల్పర్ల ధర్నా

**పుట్టపర్తి ఫిబ్రవరి 24 సీమ వార్త:** పుట్టపర్తి ఐసిడిఎస్ కార్యాలయం ముందు, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ( సిఐటియు) ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు , నిరసన రెండవ రోజు మంగళవారం నిర్వహించారు. పుట్టపర్తి ప్రాజెక్టు పరిధిలోని కొత్తచెరువు, బుక్కపట్నం, పుట్టపర్తి మండలాల అంగన్వాడి హెల్పర్స్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు సుజాత, మణెమ్మ, సిఐటియు జిల్లా కార్యదర్శి పైపల్లి గంగాధర్, కొత్తచెరువు సిఐటియు మండల కన్వీనర్ ముత్యాలు మాట్లాడుతూ పెరిగిన ధరలకు అనుగుణంగా అంగన్వాడీలకు జీతాలు పెంచాలని, పది సంవత్సరాల క్రితమే సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన విధంగా కనీస వేతనాలు అమలు చేయాలని, ప్రమోషన్ ఇవ్వకుండా మిగిలిపోయిన మినీ వర్కర్లను మెయిన్ వర్కర్లుగా మార్చాలని, వేతనంతో కూడిన మెడికల్ లీవులు, అంగన్వాడీలకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు వెంటనే నెరవేర్చాలని నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేయాలని తదితర డిమాండ్లు పరిష్కరించాలని రెండు రోజులుగా రిలే నిరాహార దీక్షలు చేపడుతున్నామని మా డిమాండ్లు పరిష్కారం కాకపోతే సమ్మె కైనా సిద్ధమని తెలిపారు .ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు సుజాత, హెల్పర్స్ కవిత, నారాయణమ్మ, గాయత్రి ,రమాదేవి శకుంతుల తదితరులు పాల్ గోన్నారు.




## పరీక్ష కేంద్రాల వద్ద బందోబస్తు నిర్వహిస్తున్న ఎస్ఐ




**టి సుండుపల్లె ఫిబ్రవరి 24 సీమ వార్త:** మండల పరిధిలోని ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాల వద్ద బందోబస్తు నిర్వహిస్తున్న సుండుపల్లె ఎస్సై హుస్సేన్ మరియు పోలీస్ సిబ్బంది కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు.ఎం కె ఆర్ జూనియర్ కాలేజ్ లో జరుగుతున్న ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో సజావుగా సాగేందుకు పోలీసులు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. పరీక్ష కేంద్రాల వద్ద అనవసరంగా గుమిగూడకుండా జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు, పరీక్షా నియమాలు కచ్చితంగా అమలయ్యేలా పర్యవేక్షిస్తున్నారు.విద్యార్థులు ఎలాంటి ఆందోళన లేకుండా పరీక్షలు రాయాలని, తల్లిదండ్రులు మరియు ప్రజలు సహకరించాలని ఎస్సై హుస్సేన్ సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి పేదలకు వరం మండల అధ్యక్షులు



**టి సుండుపల్లి ఫిబ్రవరి 24 సీమ వార్త:** మండల కేంద్రంలోని మహల్ రహంతున్నిసా కు 2, 41 ఒక్క వెయ్యి 900 రూపాయల చెక్కును రమేష్ నాయుడు అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి వివిధ రకాల ఆపరేషన్లకు నిధులు మంజూరు చేయడం హర్షించదగ్గ విషయమన్నారు చప్పిడి సోదరులకు రహం తున్నిస తో పాటు తో పాటు వారి కుమారులు రహీం భాష కలీం లు రమేష్ నాయుడు వారి సోదరుడు అన్ని విధాలా సకరించడంతోపాటు ఎమ్మెల్సీ ద్వారా త్వరగా నిధులు మంజూరు చేయించారని వారికి కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకుడు సిద్దయ్య మైనార్టీ నాయకుడు సబ్జాన్ తదితరులు పాల్గొన్నారు

## కొల్లాపురి అమ్మవారిని దర్శించుకున్న వైకాపా ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి కుటుంబ సభ్యులు



**మడకశిర ఫిబ్రవరి 24 సీమ వార్త:** మంగళవారం అత్యంత వైభవంగా జరిగిన కర్ణాటక ప్రాంతం మధుగిరిలో జరిగిన కొల్లాపూర్ అమ్మ ఉత్సవంలో వైకాపా రాష్ట్ర కార్యదర్శి జై తిప్పేస్వామి కుటుంబ సభ్యులు ఘనంగా మొక్కుబడులు తీర్చుకున్నారు. శ్రీ కొల్లాపూరమ్మ అమ్మవారిని దర్శించుకున్న వై.ఎస్.ఆర్.సి.పి రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి నీలకంఠాపురం తిప్పేస్వామి . కర్ణాటక ప్రాంతం మధుగిరి తాలూకు మిడిగేసి మండలంలోని గొల్లపల్లి ఆర్ లో వెలసిన కొల్లాపురమ్మ అమ్మవారి జాత్రలో సతీ సమేతంగా వెళ్లి 2029 లో ఈరలక్కప్ప మడకశిర ఎమ్మెల్యేగా గెలవాలని జగన్మోహన్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మరొకసారి సీఎం కావాలని దర్శించుకుకోని పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.

## రాయచోటి - సుండుపల్లి రహదారిపై కేబుల్ పనులు పెరుగుతున్న ప్రమాదాలు



**టి సుండుపల్లె ఫిబ్రవరి 24 సీమ వార్త** :రాయచోటి నుండి సుండుపల్లి వరకు రహదారిపై గత 25 రోజులుగా కేబుల్ లైన్ వేయడానికి జేసీబీతో తవ్వకాల పనులు కొనసాగుతున్నాయి. అయితే తవ్విన గుంతలను అక్కడక్కడ పూడ్చకపోవడంతో వాహనదారులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇలాగే వదిలేస్తే పెద్ద ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ రహదారిపై ప్రతిరోజూ రాకపోకలు అధికంగా ఉంటాయి. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు రాయచోటికి వెళ్లాలంటే భయాందోళనతో ప్రయాణించాల్సి వస్తోందని వాపోతున్నారు. రాత్రివేళల్లో తవ్విన గుంతలు స్పష్టంగా కనిపించకపోవడం, మట్టి కుప్పలు రోడ్డుమీద ఉండటం వల్ల ఎదురుగా వచ్చే వాహనాల లైట్లలో రహదారి స్పష్టంగా కనిపించక ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని చెబుతున్నారు. ఇప్పటికే గుంతలతో దెబ్బతిన్న రహదారికి మరమ్మతులు చేయాల్సి ఉండగా, నిధులు మంజూరైనప్పటికీ పనులు ప్రారంభించలేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కేబుల్ పనులు పూర్తయిన వెంటనే గుంతలను సరిగా పూడ్చి, రోడ్డుపై మట్టి కుప్పలు లేకుండా చూడాలని కోరుతున్నారు.ప్రమాదాలు నివారించాలంటే తక్షణమే రహదారి మరమ్మతులు చేపట్టి, కేబుల్ పనులను వేగంగా పూర్తి చేయాలని ఆర్ & బి అధికారులకు పలువురు తెలియజేసిన ఫలితం లేదని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## రూ, 20 లక్షలతో ఉగ్రారం పల్లి లో సిమెంటు రోడ్ల కు శ్రీకారం.

.... మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి చేతుల మీదుగా పనులు ప్రారంభం.





**గోరంట్ల ఫిబ్రవరి 24 సిమ వార్త:** గోరంట్ల తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరి ఆధ్వర్యంలో వానవోలు పంచాయతీ ఉగ్రారం పల్లి గ్రామంలో రూ, 20 లక్షల నిధులతో సిమెంట్ రోడ్ల నిర్మాణానికి భూమిపూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర హస్త కళల డైరెక్టర్ సోమశేఖర్, టీడీపీ జిల్లా కార్యదర్శి నరేష్ కుమార్, వానవోలు, గౌనివారిపల్లి, పాలసముద్రం సింగల్ విండో అధ్యక్షులు రమణ, బెల్లల చెరువు చంద్ర,రవిమోహన్, జనసేన బీజేపీ అధ్యక్షులు లక్ష్మీనారాయణ సంతోష్,నిమ్మల శ్రీధర్, సింగల్ విండో డైరెక్టర్ శ్రీనివాసులు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ రవినాయక్, డీలర్స్ రాఘవానాయుడు, శ్రీనివాసులు, పంచాయతీ అధ్యక్షులు ధనంజయ్, రంగనాథం ( కాంట్రాక్టర్)మాజీ డీలర్స్ గోపాల్ సింగ్, శివ,తెలుగు యువత మండల అధ్యక్షులు అచ్యుత్ చౌదరి,జిలాన్ బాషా మాజీ ఎంపీటీసీ, మాజీ సర్పంచ్ హరి, స్కూల్ చెర్మన్ రామాంజి,ఫిల్డ్ అసిస్టెంట్ సురేష్ శ్రీరాములు ప్రభాకర్ లక్ష్మీనారాయణ శ్రీనివాసులు రాజు ప్రభాకర్,ఈశ్వర్, మేదర శ్రీనివాసులు,రోహిత్, చలం, హరీష్, సోమశేఖర్, అది, రమేష్, శ్రీనివాసులు,శ్రీశైలం శ్రీనివాసులు, కూటమి నాయకులు కార్యకర్తలు ప్రజలులి పాల్గొన్నారు.

## రెండవ రోజు కొనసాగిన అంగన్వాడీల రిలే దీక్షలు



**సోమందేపల్లి ఫిబ్రవరి 24 సీమ వార్త** : మండల కేంద్రంలోని సిడిపిఓ కార్యాలయం వద్ద రెండవ రోజు అంగన్వాడి హెల్పర్ల రిలే దీక్షలలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు శ్రీదేవి అధ్యక్షతన కొనసాగింది.ఈ సందర్భంగా నాయకులు శ్రీదేవి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అంగన్వాడీల సమస్యల పరిష్కారం చేయాలని, సమ్మె ఒప్పందాలకు అవసరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం జరుగుతున్న శాసనసభ బడ్జెట్ సమావేశాల్లో ఐసిడిఎస్ సంస్థ పరిరక్షణ కోసం నిధుల కేటాయించి సమ్మె ఒప్పందాల అమలుకు నిధులు కేటాయించాలని లేనిపక్షంలో రాబోవు కాలంలో అంగన్వాడీల రిలే నిరాహార దీక్షలు అనంతరం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సుదీర్ఘమైన పోరాటాలు నిర్వహిస్తామని ఇందుకు కూటమి ప్రభుత్వమే బాధ్యత వహించాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మాబు,మండల కమిటీ సభ్యులు లక్ష్మీనారాయణ, రవి, కుమ్మర కిష్టప్ప,నాగభూషణ,సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు కొండా వెంకటేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు పెద్దన్న తదితరులు పాల్గొన్నారు.

## నైట్ వాచ్ మెన్ దాతృత్వంతో... విద్యార్థులకు అల్పాహారం.



**గోరంట్ల ఫిబ్రవరి 24 సీమ వార్త.:** ఎదుటివారికి సహాయం చేయాలంటే డబ్బు ఉంటే మాత్రమే కాదు, సహాయం చేసే మంచి మనసు కూడా అవసరమని గోరంట్ల జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల నైట్ వాచ్మెన్ ఫక్రోద్దీన్ నిరూపించారు. గోరంట్ల జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు 100 రోజుల ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా పాఠశాల సిబ్బంది విరాళాలతో ప్రతిరోజు సాయంత్రం విద్యార్థులకు అల్పాహారం అందజేస్తున్నారు. ఈ కార్యక్రమంలో అందులో భాగంగా రెండు రోజుల పాటు నైట్ వాచ్మెన్ ఫక్రోద్దీన్ స్వచ్ఛందంగా సహకరించి పదవ తరగతి విద్యార్థులకు అల్పాహారం అందజేశారు. తన చిన్న ఉద్యోగంలో ఉన్నప్పటికీ విద్యార్థుల పట్ల ప్రేమాభిమానంతో ముందుకు వచ్చి సేవ చేయడం ఆయన గొప్ప మనసుకు నిదర్శనం. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. ఈశ్వర్ ప్రసాద్ మరియు అధ్యాపక బృందం ఫక్రోద్దీన్ సేవలను అభినందించి, ఆయన దాతృత్వాన్ని ప్రశంసించారు. డబ్బు కన్నా మనసే గొప్పదని మరోసారి ఈ ఘటన స్పష్టంచేసింది.

## మద్యానికి బానిసై రైలు కిందపడి వ్యక్తి మృతి.



**ధర్మవరం రూరల్ ఫిబ్రవరి 24 (సీమవార్త):** పట్టణంలోని కేతిరెడ్డి కాలనీలో రైల్వే పెన్షన్ వర్కర్ గా పనిచేస్తున్న దేబా మండల్ (19) తాగుడుకు బానిసై మద్యం తాగడానికి డబ్బులు లేక వాళ్ళ అమ్మకు ఫోన్ చేసి మద్యం సేవించడానికి డబ్బులు అడిగాడు. కానీ అమ్మ తిరస్కరించడంతో, మనస్థాపం చెంది, తాగిన మైకంలో ఓ గూడ్స్ రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. రైల్వే కీ మాన్ గమనించి హిందూపురం రైల్వే పోలీసులకు సమాచారం అందించారు. తదుపరి శవాన్ని గుర్తించిన కుటుంబ సభ్యులు ద్వారా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. హిందూపురం రైల్వే పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. మృతి చెందిన వ్యక్తి వెస్ట్ బెంగాల్ నివాసిగా గుర్తించడం జరిగిందని వారు తెలిపారు.

# ఘనంగా రోటరీ క్లబ్ 121 వ జన్మదిన ఉత్సవాలు..





– రోటరీ క్లబ్ సభ్యులు.

**ధర్మవరం ఫిబ్రవరి 24 సీమ వార్త :** ధర్మవరం పట్టణంలోని సాంస్కృతిక మండలి లో రోటరీ క్లబ్ 121వ జన్మదిన వేడుకలను రోటరీ క్లబ్ ప్రతినిధులు అత్యంత వైభవంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా తొలుత కేక్ కట్ చేసి అందరికి శుభాకాంక్షలు తెలియజేశారు. తదుపరి రోటరీ క్లబ్ అధ్యక్షుడు నాగభూషణం, కోశాధికారి నరేందర్ రెడ్డి, సోలిగాళ్ళ వెంకటేశులు తదితర సీనియర్ క్లబ్ సభ్యులు మాట్లాడుతూ, 1905 ఫిబ్రవరి 27న అమెరికాలోని చికాగోలో యూనిటీ బిల్డింగ్స్ లో నలుగురు వ్యక్తులు సమాజసేవయే దృక్పతంగా స్థాపించిన సంస్థ ఇది అని, అంచెలంచెలుగా ఎదుగుతూ పోయి నేడు ప్రపంచంలోని రెండు వందల దేశాలలో విస్తరించి దాదాపుగా 32 వేల క్లబ్బులు స్థాపింపబడి, ప్రపంచవ్యాప్తంగా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోందని తెలిపారు. నేడు ప్రపంచంలో పోలియో వ్యాధి 99.5 శాతము నిర్మూలించబడినదనగా ఉందంటే కారణం రోటరీ క్లబ్ ఇంటర్నేషనల్ మాత్రమే అని వాళ్ళు గుర్తు చేశారు. అదేవిధంగా ప్రపంచవ్యాప్తంగా ఎందరికో వ్యాధిగ్రస్తుల నుండి కాపాడబడుతూ, యుద్ధములు జరిగినప్పుడు అక్కడ నిరాశ్రుతులను వారికి ఆశ్రయాలు ఆహార పదార్థాలు , మందులు అందిస్తూ శాంతిస్థాపనకై ఎంతో కృషి చేస్తోంది అని తెలిపారు. అంతేకాక తల్లి పిల్లల ఆరోగ్యం పరిశుభ్రమైన మంచినీటి సౌకర్యం నిరక్షరాస్యత నిర్మూలన వంటి ఎన్నో పథకాలపై వాటి సేవలపై దృష్టి సారిస్తుందని తెలిపారు

రాబోవు 10 సంవత్సరాలలో ప్రపంచవ్యాప్తంగా అక్షరాస్యతను సాధించాలని క్యాన్సర్ వంటి రోగాలపై వ్యాక్సిన్లు ప్రపంచవ్యాప్తంగా సరఫరా చేయాలని నిర్ణయించుకుంది అని తెలిపారు. రోటరీ క్లబ్ ధర్మవరం కూడా 1994లో ప్రారంభించి ఇప్పటివరకు ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించింది అందులో భాగంగా పోలియో నిర్మూలనతోపాటు విద్యార్థులకు అవసరమైన అన్ని సదుపాయాలతో పాటు ఎన్నో ఆరోగ్య సమస్యలపై హెల్త్ క్యాంపులు నిర్వహిస్తూ దాదాపుగా 36,500 మందికి క్యాటరాక్ట్ సర్జరీలు నిర్వహించి ,అందరికీ సరైన చూపును ప్రసాదిస్తూ, ఎందరికో అందత్వం కలిగిన వారికి స్వర్గస్తులైన వారి నుండి కళ్ళు దానం చేయించి చూపును ప్రసాదించడం జరిగింది అని తెలిపారు. క్లబ్ చేస్తున్న సేవలను మీడియా వారు కూడా ప్రజలకు తెలియజేస్తూ తమకు సహాయ సహకారాలు అందించడం పట్ల కృతజ్ఞతలు తెలియజేశారు.

# అమరాపురం చెరువుకి కృష్ణ జలాలనుతీసుకొచ్చి రైతులను ఆదుకోండి

– అమరాపురం ఎంపీపీ కెంకెర ఈరన్న

**అమరాపురం ఫిబ్రవరి 24 సీమవార్త:** అమరాపురం మండలంలోని రైతాంగం పడుతున్న ఇబ్బందులను గుర్తించి కూటమి ప్రభుత్వం అమరాపురం చెరువునకు కృష్ణ జలాలను తీసుకుని వచ్చి రైతులను ఆదుకోవాలని అమరాపురం ఎంపీపీ కెంకెర ఈరన్న కోరారు. అమరాపురం చెరువునకు కృష్ణ జలాలను తీసుకురావడానికి మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలు ప్రయత్నించడంలో భాగంగా రెండుసార్లు ఆలదపల్లి వరకు వచ్చి ఆగిపోయినట్లు, మీ కృషి ద్వారా సత్వరమే అమరాపురం చెరువునకు కృష్ణ జలాలు తీసుకోరావడానికి కృషి చేయాలని దీని ద్వారా ఈ ప్రాంతంలోని రైతుల యొక్క ప్రధాన పంటలైన వక్క, తమలపాకు, దానిమ్మ ,మల్బరీ లతోపాటు వివిధ పంటలను సాగుచేసిన రైతులకు ఎంతో ఊరట కలుగుతుందని కోటి ఆశలతో రైతులు ఎదురుచూస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. మండల వ్యాప్తంగా అనేక గ్రామాల్లో ఉన్నటువంటి రైతులు తమ పొలాల్లో వేయించుకున్న బోర్లు ఉన్నట్లుండి నిలిచి పోతున్నట్లు రైతులు ఆవేదన చెందుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం ఎండ తీవ్రంగా ఉండడంతో భూగర్భ జలాలు అడుగంటిపోయి 1000 అడుగులు బోర్లు వేసిన నీరు పడని దుస్థితిని రైతులు ఎదుర్కొంటున్నారు. అదేవిధంగా గ్రామాల్లో త్రాగునీటి సమస్య కూడా తలెత్తే అవకాశాలు ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. ఉన్న బోర్లలో నీరు రాక నిలిచిపోవడంతో రైతుల తోటలు ఇలా పెంచుకోవాలో అనే ఆవేదన వ్యక్తమగుచున్నది. ప్రస్తుతం అమరాపురం చెరువునకు కృష్ణ జలాలురాక కోసం ఈ ప్రాంత రైతాంగం



ఎదురుచూస్తున్నారు. గత వైకాపా ప్రభుత్వంలో హంద్రీనీవా ద్వారా కృష్ణ జలాలను మడకశిర వరకు తీసుకుని వచ్చి చెరువుల నింపినట్లు ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం నియోజకవర్గ వ్యాప్తంగా కృష్ణ జలాల ద్వారా చెరువులను నింపడానికి మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలు కృషి చేయాలని కోరారు. దక్షిణ ఊటీగా మడకశిర నియోజకవర్గంలో పేరుగాంచిన అమరాపురం మండలంలోని వక్క, తమలపాకు తోటలను రక్షించడానికి సత్వరమే కృష్ణ జలాలను అమరాపురం చెరువుకు తీసుకొని వచ్చి రైతాంగాన్ని ఆదుకోవాలని ఎమ్మెల్యే ,మాజీ ఎమ్మెల్సీలను అమరాపురం ఎంపీపీ కోరారు. ఈ ప్రాంత రైతుల చిరకాల వాంఛ కృష్ణ జిల్లాలను సత్వరమే తీసుకుని వచ్చి రైతాంగాన్ని ఆదుకోవాలని ఆయన విన్నవించారు.

## గ్రంథాలయ అభివృద్ధికి కృషి చేస్తాం

– జిల్లా గ్రంథాలయ కార్యదర్శి పి కంబన్న



**అమరాపురం ఫిబ్రవరి 24 సీమవార్త:** ఉమ్మడి జిల్లాలోని గ్రంథాలయాల అభివృద్ధికి జిల్లా గ్రంథాలయ చైర్మన్ వడ్డే వెంకట్ ఆధ్వర్యంలో కృషి చేస్తామని జిల్లా గ్రంథాలయ కార్యదర్శి పి.కంపన్న తెలిపారు. మండల కేంద్రంలోని గ్రంథాలయాన్ని వార్షిక తనిఖీ లో భాగంగా జిల్లా గ్రంథాలయ కార్యదర్శి రికార్డులను స్థానిక గ్రంథాలయ ఇన్చార్జ్ లైబ్రరీన్ భాస్కర్ సమక్షంలో పరిశీలన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాలో గ్రంథాలయాల్లో లైబ్రరీ పోస్టులు తక్కువ ఉండడంతో కొన్ని గ్రంథాలయాలకు ఇన్చార్జిలను నియమకం చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం గ్రంథాలయాల్లో ఉన్న పాత పుస్తకాలకు బదులు నూతన టెక్నాలజీ తో కూడిన అధునాతనమైన పుస్తకాలను సరఫరా చేయాలని పాత్రికేయులు అధికారి దృష్టికి తీసుకెళ్లారు. అదేవిధంగా అమరాపురం గ్రంథాలయం పాత నీటి ట్యాంకులో నిర్వహిస్తున్నట్లు సత్వరమే కొత్త భవనాన్ని ఏర్పాటుకు కృషి చేయాలని అదేవిధంగా మండలంలో ప్రముఖ ఆధ్యాత్మిక మరియు శిల్ప కళలకు ప్రసిద్ధిగాంచిన హేమావతి గ్రామం నందు సబ్ గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయాలని పాత్రికేయులు కోరారు. సత్వరమే ప్రభుత్వం దృష్టికి జిల్లా గ్రంథాలయ చైర్మన్ సమక్షంలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రంథాలయ సిబ్బంది మారన్న, వీరకేతప్ప, నాగరాజు తదితరులు పాల్గొన్నారు

## బదిలీ ఉపాధ్యాయునికి ఘన సన్మానం.

..... వానవోలు స్కూల్లో సన్మాన గ్రహీత కు..... తోటి ఉపాధ్యాయులు వీడ్కోలు.

**గోరంట్ల ఫిబ్రవరి 24 సీమ వార్త.:** వానవోలు మోడల్ ప్రైమరీ పాఠశాలలో హెడ్మాస్టర్ లలిత బాయ్ అధ్యక్షతన మంగళవారం శ్రీరాములు మరియు సాయి మహేష్ ఈ పాఠశాలలో పని





చేస్తూ ట్రాన్స్ఫర్ మీద వెళ్లిన వీరిని ఘనంగా సన్మానించడం జరిగింది. హెచ్ఎం లలిత బాయ్ మాట్లాడుతూ మనమందరం పిల్లలను చదువులో అభివృద్ధి చేయాలి. మన పాఠశాలలోకి వచ్చే పిల్లలు అందరూ కూడా బాగా చదివి మంచి ఉన్నత స్థాయి కి వెళ్లేలా మనమందరం కష్టపడి పని చేద్దాం అన్నారు. సన్మాన గ్రహీతలు మాట్లాడుతూ మనకు ట్రాన్స్ఫర్ అనేది తప్పదు, కావున మనం ఎక్కడైనా కష్టపడి పనిచేస్తే మనకు మంచి పేరు వస్తుంది.ఈ కార్యక్రమం లో వానవోలు హెచ్ఎం శ్రీనివాసరెడ్డి, కోరేవాండ్లపల్లి హెచ్ఎం సుధాకర్ రెడ్డి సీనియర్ టీచర్ ఈశ్వరమ్మ మేడం మరియు వానవోలు ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు మరియు వానవోలు క్లస్టర్ లో పని చేసే ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేశారు.

## ధర్మవరం డిఎస్పీ ని సన్మానించిన చిల్లవారిపల్లి గ్రామస్తులు

– శ్రీ కాటకోటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసుల కృషి అభినందనీయం



**ధర్మవరం రూరల్ పిబ్రవరి 24 (సీమవార్త):** తాడిమర్రి మండలంలోని చిల్లవారిపల్లి గ్రామంలో వెలసిన శ్రీ కాటకోటేశ్వర స్వామి దేవస్థానంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. ఈ ఉత్సవాల సందర్భంగా భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా, ఎక్కడా అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ధర్మవరం డిఎస్పీ నేతృత్వంలో పటిష్టమైన పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు.వేలాదిగా తరలివచ్చే భక్తుల రద్దీని క్రమబద్ధీకరించడంలోనూ, ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా చూడటంలోనూ పోలీసులు పోషిస్తున్న పాత్రను గ్రామస్తులు కొనియాడారు. ఈ క్రమంలో, శాంతిభద్రతల పరిరక్షణలో ప్రత్యేక చొరవ చూపిన ధర్మవరం డిఎస్పీ హేమంత్ కుమార్ ని చిల్లవారిపల్లి గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. శాలువాను కప్పి, పూలమాలలు వేసి తమ కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా డిఎస్పీ హేమంత్ కుమార్ మాట్లాడుతూ భక్తుల భద్రతే తమ ప్రథమ ప్రాధాన్యతని, ఉత్సవాలు విజయవంతం కావడానికి సహకరిస్తున్న గ్రామస్తులకు, ఆలయ కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## మహిళా శక్తికి శక్తి యాప్ సద్వినియోగం చేసుకోండి.

– మహిళా శక్తి టీమ్

– మహిళా కానిస్టేబుల్ గౌరీసుంకమ్మ పోలీస్ కానిస్టేబుల్ రవీంద్ర నాయక్.




**ధర్మవరం ఫిబ్రవరి 24, సీమ వార్త :** జిల్లా ఎస్ పి ఆదేశాలు మేరకు ధర్మవరం డి ఎస్ పి ఆధ్వర్యంలో ధర్మవరం పట్టణ పరిధిలో పి ఆర్ టి సర్కిల్ లో పలువురు మహిళలకు మంగళవారం శక్తి టీమ్ గురించి అవగాహన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ధర్మవరం శక్తి టీమ్ మహిళా కానిస్టేబుల్ గౌరీ సుంకమ్మ మాట్లాడుతూ, మహిళలు అందరూ ఎలాంటి వేధింపులకు గురి కాకుండా ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహింపబడుతున్న శక్తి యాప్ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ధర్మవరం శక్తి టీమ్ 1 విభాగం మహిళా కానిస్టేబుల్ గౌరీసుంకమ్మ పీ.సీ., రవీంద్ర నాయక్ లు మహిళలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

## గొంగిటిపల్లిలో ముత్యాలమ్మ అమ్మవారి మెరువని మేళ తాళాలు, డబ్బు వాయిద్యాలు నడమ అమ్మవారి ఊరేగింపు



**లేపాక్షి ఫిబ్రవరి 24 సీమ వార్త:** లేపాక్షి మండలం వంగిడిపల్లి గ్రామంలో మంగళవారం అత్యంత వైభవంగా శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి మెరువని కార్యక్రమాన్ని అత్యం త వైభవంగా నిర్వహించారు. గ్రామస్తులంతా ఐక్యమత్యంతో ఈ వేడుకను నిర్వహించడం జరిగింది. మొదటగా అమ్మవారిని వివిధ రకాల పుష్పాలతో అలంకరణ గావించి.. పల్లకి పై అమ్మవారి ఉత్సవమూర్తి ఉంచి.. మేన తాళాలు వాయిస్తూ.. వివిధ రకాల వేషధారణల ధరించి భక్తులు కార్యక్రమాన్ని ఎంతో వైభవంగా కొనసాగించారు. సందర్భంగానే పారి కాయ టెంకాయను కొట్టి ఊరు వాకిల్ల లో అమ్మవారిని ఆహ్వా నించారు. ప్రతి సంవత్సరం ముత్యా లమ్మ



అమ్మవారి విగ్రహ ఊరేగింపు కార్యక్రమాన్ని ఎంత ఉత్సాహంగా, ఉల్లా సంగా నిర్వ హించడం ఆనవా యితీగా వస్తుంది. గ్రామస్తులంతా ఐకమత్యంతో ఈ కార్యక్రమాన్ని కొనసాగించారు. గ్రామంలోని ప్రతి ఇంటి వద్దకు అమ్మవారి ఉత్సవ మూర్తిని తీసుకెళ్లి పూజలు నిర్వహించి, కొబ్బరికాయలు కొట్టారు. ముత్యా లమ్మ ఊరేగింపు సందర్భంగా పక్క గ్రామాల ప్రజల సైతం వేడుకలో పాల్గొని తిలకించడం జరిగింది. అందత్యం అమ్మవారి ఊరేగింపు కార్యక్రమాన్ని భక్తులు ఎంతో ఉత్సాహంగా నిర్వహించారు.

## కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ ల మీద దాడులు మంచి పద్ధతి కాదు.

– కాంగ్రెస్ పార్టీ నాయకులు తుంపర్తి పరమేష్..



**ధర్మవరం ఫిబ్రవరి 24, సీమ వార్త ;** కాంగ్రెస్ పార్టీ ఆఫీసుల మీద దాడులకు ప్రతి దాడులు ఉంటాయి జాగ్రత్త అని కాంగ్రెస్ పార్టీ నాయకుడు తుంపర్తి పరమేష్ హెచ్చరించారు. ఈ సందర్భంగా ధర్మవరం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, దేశ భవిష్యత్ ను తాకట్టు పెట్టిన నరేంద్ర మోడీనే మొట్టమొదటి దేశద్రోహి అని, ఎందుకంటే దేశ సంపదను కొళ్లగొట్టె అంబానీ ,ఆదానిలకు కట్టబెట్టి రాజ్యాంగన్ని, అన్ని వ్యవస్థ లని నాశనం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇవన్నీ పార్లమెంట్ సాక్షి గా రాహుల్ గాంధీ పోరాటం చేస్తున్నారని, అందుకు ప్రజలమద్దతు వస్తుండం చూసే కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ ల మీద దాడికి పాల్పడుతున్నారని వారు తెలిపారు. మీ ఆటలు సాగనీయమని,చర్యకు ప్రతిచర్య ఉంటుందని హెచ్చరించారు.

## నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరసన



**అమరాపురం ఫిబ్రవరి 24సీమవార్త:** మడకశిర ఏపీఎస్ఆర్టీసీ డిపో నందు మంగళవారం నేషనల్ మజ్దూర్ యూనిట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సభ్యులు ఎర్ర బ్యాడ్జీలు ధరించి తమ విధులకు హాజరైనట్లు నాయకులు తెలిపారు. రాష్ట్రంలో ఏపీఎస్ఆర్టీసీని నిర్వీర్యం చెయ్యాలనే ఉద్దేశంతో ఏపీఎస్ఆర్టీసీ సంస్థ మరియు ప్రభుత్వం నిర్ణయానికి నిరసనగా రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఎర్రబాడ్జిలతో నిరసన కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షులు కార్యదర్శి మాట్లాడుతూ రాష్ట్రంలో 12డిపోలను ఖాళీ చేయించి ,పినాకిల్ అను ప్రైవేట్ సంస్థకు అప్పజెప్పి, ఆర్టీసీ బస్సులను,సిబ్బందిని ఇతర డిపోలకు తరలించాలని, మేనేజ్మెంట్,ప్రభుత్వం తీసుకొన్న నిర్ణయానికి నిరసనగా రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నిరసన చేపట్టినట్లు తక్షణం ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మీటింగ్ నిర్వహించి నిరసన తెలియజేశారు. కార్యక్రమంలో డిపో నాయకులు కరియప్ప ముద్దప్ప జయసింహ సభ్యులు బేగ్, షబ్బీర్ ,జావిద్, అబ్బాస్, ఫక్రుద్దీన్, మారుతి ప్రసాద్, మరియు గ్యారేజ్ రాము, బాబు, నరేష్ ,తదితరులు పాల్గొన్నారు.

# అత్యంత వైభవంగా శ్రీ కనకదుర్గమ్మ సిడిబండి రథోత్సవం







**బళ్లారి. ఫిబ్రవరి 24 సీమ వార్త:** నగర ప్రధాన దేవత సిడిబండి రథోత్సవం శ్రీ కనక దుర్గమ్మ దేవి సిడిబండి రథోత్సవం అత్యంత ఉత్సాహంగా, భక్తజన సాగరం నడుమ వైభవంగా జరిగింది. సిడిబండి రథోత్సవం మంగళవారం సన్న దుర్గమ్మ గుడి నుండి కనక దుర్గమ్మ గుడి వరకు కుంభాన్ని ఊరేగింపుగా దేవస్థానం ఆలయ పూజారులు తీసుకొచ్చారు. దుర్గామాతకు విశేష అలంకరణతో పూజా కార్యక్రమాలు జరిగాయి. తెల్లవారుజామున 5 గంటల నుంచి దేవస్థానం వద్ద భక్తుల సందడి నెలకొన్నది. అమ్మవారిని దర్శనం చేసుకునేందుకు జనం బారులు తీరి నిలబడి ఉండటం కనిపించింది. దేవస్థానం ఆలయ నిర్వహణ కమిటీ వారు ముందు జాగ్రత్తగా బారికేడ్లు ఏర్పరిచి దేవి దర్శనం కొరకు వరుస క్రమాన్ని నిర్మించడంతో ప్రజలకు ఎటువంటి అసౌకర్యం ఏర్పడలేదు. దేవస్థానం వద్ద అత్యంత ముఖ్య ఘట్టమైన సాయంత్రం 5.30 గంటలకు జరగాల్సిన సిడిబండి రథోత్సవాన్ని బళ్లారి నగర ఎమ్మెల్యే భరత్ రెడ్డి ఎంపీ ఇ. తుకారాం, మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గాదెప్ప సాంప్రదాయ పూజా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ప్రారంభించారు. ఈ సిడిబండి రథోత్సవానికి ఉపయోగించిన మూడు జతల ఎద్దులు ఆలయాన్ని మూడుసార్లు ప్రదక్షిణ చేసి, ఆపై వాటి అసలు స్థానానికి తిరిగి వచ్చాయి. సిడిబండిని లాగుతున్నప్పుడు, భక్తులు పండ్లు, పూలు మరియు గింజలను విసరడం ద్వారా తమ భక్తిని చాటుకున్నారు. మరికొందరు భక్తులు సిడిబండి రథోత్సవానికి కోళ్లను విసిరి తమ మొక్కుబడి చెల్లించుకున్నారు. సిడిబండి రథోత్సవంలో భాగంగా, ఆలయ కమిటీ వచ్చిన భక్తులకు ప్రసాదం ఏర్పాటు చేసింది, మరియు భక్తులు ఆలయంలోని నాలుగు రోడ్లలో ప్రసాదం, త్రాగునీరు మరియు మజ్జిగను కూడా ఏర్పాటు చేసి తమ భక్తిని ప్రదర్శించారు. లక్షలాది మంది భక్తులు హాజరయ్యే ఈ సిద్ధి బందీ రథోత్సవానికి ఎటువంటి ఇబ్బంది కలగకుండా పోలీసులు బారికేడ్లను ఏర్పాటు చేశారు. తరువాత, బళ్లారి శ్రీ కనక దుర్గమ్మ ఆలయం ద్వారా రాత్రి 10.00 గంటల నుండి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

# నకిలీ పత్రాలు సృష్టించి ఇనాం భూములు అక్రమంగా కబ్జా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలంటూ రైతుల ప్రతిఘటన

**బళ్లారి. ఫిబ్రవరి 24 సీమవార్త:** జిల్లాలోని సిరుగుప్ప తాలూకాలోని హాళేకోట్, సిరిగేరి మరియు చుట్టుపక్కల గ్రామాలలో వందల ఎకరాల ప్రభుత్వ ఇనాం భూమిని నకిలీ పత్రాలు సమర్పించి అక్రమంగా రిజిస్ట్రేషన్ చేస్తున్న వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కర్ణాటక ప్రాంత రైతు సంఘానికి చెందిన రైతులు ప్రతిఘటన చేపట్టారు. సిరుగుప్ప సబ్ రిజిస్టార్ యల్లా రెడ్డి సుమారు 50 కోట్ల విలువైన 130 ఎకరాల ప్రభుత్వ బహుమతి భూమిని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేశారని, కాబట్టి అతనిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని, ప్రభుత్వం ఆ వ్యవసాయ భూమిని తిరిగి స్వాధీనం చేసుకుని, ఎస్సీ, ఎస్టీ వ్యవసాయ కార్మికులు మరియు మాజీ సైనికుల పేద కుటుంబాలకు భూమిని కేటాయించాలని ప్రతిఘటనకు నేతృత్వం వహించిన కర్ణాటక ప్రాంత రైతు సంఘం అధ్యక్షుడు శివశంకర్ కోరారు. ఈ 130 ఎకరాల భూమిని తిరిగి ప్రభుత్వానికి అప్పగించాలని గత తహశీల్దార్ మరియు ఏసీ జిల్లా యంత్రాంగానికి నివేదిక సమర్పించారు. భూ బకాసురుల ప్రలోభాలకు లోనైన ఇక్కడి అధికారులు చర్యలు తీసుకోక రెండు సంవత్సరాలు




గడిచిపోయింది. వాల్మీకి కార్పొరేషన్‌లో జరిగినట్లుగా ఈ అక్రమాల్లో సాంఘిక సంక్షేమ శాఖ అధికారుల పాత్ర ఉన్నదని ఆరోపించారు. ఈ సందర్భంలో కర్ణాటక ప్రాంత రైతు సంఘం మంగళవారం నాడు జిల్లాధికారి కార్యాలయం వద్ద నిరసన ప్రదర్శన నిర్వహించి జిల్లా యంత్రాంగానికి వినతిపత్రం సమర్పించింది.

# బడ్జెట్లో రైతుల సంక్షేమానికి మొండి చేయి....!!! సిపిఐ..

**నంబులపూలకుంట: ఫిబ్రవరి 24 (సీమ వార్త):** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 202627 ఆర్థిక సంవత్సర బడ్జెట్‌లో రైతులకు ఎలాంటి ప్రయోజనం లేదని సిపిఐ మండల నాయకులు, రైతు సంఘం ప్రతినిధులు విమర్శించారు. కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా బడ్జెట్ రూపొందించారని వారు ఆరోపించారు. మంగళవారం తహసీల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ షేక్షావలికి పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పేద ప్రజలు, రైతులకు తీవ్ర అన్యాయం జరిగిందని, పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేక రైతులు నష్టపోతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. రైతులకు అందాల్సిన రాయితీలు నిలిపివేశారని, అన్నదాత సుఖీభవ



గతేడాది బకాయిలను వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే కౌలు రైతులకు అన్నదాత సుఖీభవ పథకం అమలు చేయాలని, ఆర్‌బీఐ నిబంధనల మేరకు రూ.2 లక్షల వరకు పూచీకత్తులేని రుణాలు మంజూరు చేయాలని కోరారు. రుచిత పంటల భీమా పథకాన్ని పునరుద్ధరించాలని, ధరల స్థిరీకరణ నిధికి రూ.3,000 కోట్లు, ప్రకృతి విపత్తుల నిధికి రూ.4,000 కోట్లు, వడ్డీ రాయితీకి రూ.2,000 కోట్లు, మైనర్ ఇరిగేషన్‌కు రూ.5,000 కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఇన్‌పుట్ సబ్సిడీ, పంటల భీమా పరిహారం తక్షణమే చెల్లించాలని, కొత్త కౌలు చట్టం తీసుకురావాలని, ఉపాధి హామీ పథకానికి నిధులు పెంచాలని, వ్యవసాయ అనుబంధ రంగాలకు అధిక కేటాయింపులు చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు సూర్యనారాయణ రెడ్డి, సిపిఐ మండల కార్యదర్శి రాజారెడ్డి, వ్యాకాస మండల కార్యదర్శి రమణ, మాజీ కార్యదర్శి అమీర్ భాష తదితరులు పాల్గొన్నారు.

# వడ్డెర్ల సమస్యల పై ఏకమై పరిష్కరించుకుందాం....

**– కదిరిలో ఏర్పాటుచేసిన వడ్డెర్ల ఆత్మీయ సమావేశంలో మాట్లాడినరాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ మల్లెల ఈశ్వరరావు.....**





**నంబులపూలకుంట: ఫిబ్రవరి 24 (సీమ వార్త):** కదిరి టౌన్ లో ఆర్ఎంబి బంగ్లా ఎదురుగా ఎన్జీవో కాలనిలో వడ్డెర ఆత్మీయ సమావేశానికి నిర్వహించారు. ఈ ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిథి మన రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ మల్లెల ఈశ్వరరావు , ఉమ్మడి అనంతపూర్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ వెంకట్ గా తెలుగుదేశం పార్టీ సత్యసాయి జిల్లా మాజీ అధ్యక్షులు అంజనప్ప పాల్గొని వెనుకబడిన వడ్డెర్లకు ప్రభుత్వం నుంచి పొందవలసిన రాయితీ రుణాలు, వీటితోపాటు పలు పథకాలు అందేలా చూసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. వడ్డెర్లందరూ ఒక తాటిపై నడిస్తే ఏ సమస్యలైనా సాధించుకోవచ్చునని తెలిపారు. ఈ ఆత్మీయ సమావేశానికి సత్యసాయి జిల్లా ప్రధాన కార్యదర్శి అనుమప్ప గారు స్టేట్ కార్పొరేషన్ డైరెక్టర్ గారు పల్లపు శ్రీనివాసులు గారు స్టేట్ డైరెక్టర్ హిందూపూర్ శ్రీదేవి గారు వల్లెపుశ్రీనివాసులు ధర్మవరం సత్యసాయి జిల్లా సాధికార కమిటీ అధ్యక్షులు పల్లపు రవి ఇంకా కొంతమంది మన వడ్డెర కమ్యూనిటీ డైరెక్టర్లు ఇంకా కొంతమంది మన వడ్డర్లు నామినేటెడ్ పోస్టు తీసుకున్నవారు రావలసిందిగా కోరుచున్నాము మన కదిరి నియోజకవర్గం లో ఉన్నటువంటి మన వడ్డెర కొంతమంది డైరెక్టర్లుగా పదవులు దక్కించు కొంటారని ఖాద్రి వడ్డెర్ల సంఘం అధ్యక్షులు దాబా గంగయ్య గారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం మండల అధ్యక్షుడు అక్కులప్ప, వల్లపు గంగాధర్, శంకర, శ్రీనివాసులు, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇండియా బాల్టిక్స్ పార్లమెంటరీ ఫ్రెండ్ షిప్ గ్రూప్ అధ్యక్షుడిగా ఎంపిక పట్లహర్షం



**అమరాపురం ఫిబ్రవరి 24 సీమవార్త** :వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు ఎంపీ మిథున్ రెడ్డి ని 14వ లోకసభలో బాల్టక్స్ పార్లమెంటరీ ఫ్రెండ్లీ గ్రూప్ అధ్యక్షుడిగా లోకసభ స్పీకర్ ఓమ్ బిర్లా నియామకం చేపట్టడం పట్ల వైకాపా రాష్ట్ర సంయుక్త కార్యదర్శి అమరాపురం సర్పంచ్ ఎం వాగేష్, రాష్ట్ర వైకాపా సంయుక్త కార్యదర్శి రవి శేఖర్ రెడ్డిలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా18 వ లోక్ సభలో ఇండియా – బాల్టిక్స్ పార్లమెంటరీ ఫ్రెండ్షిప్ గ్రూప్అధ్యక్షుడిగా వ్యవహరించనున్నఎంపీ మిథున్ రెడ్డికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లువారు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులను పొందాలని వారు ఆకాంక్షించారు

## తెదేపా నాయకుడి భౌతికకాయానికి ఘన నివాళి.



**గాండ్లపెంట, ఫిబ్రవరి 24 సీమవార్త:** గుండెపోటుతో మరణించిన నాగమల్లేశ్వర నాయుడు భౌతికాయాన్ని మంగళవారం మండల తెదేపా నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా మండలంలోని నాయనవారిపల్లి గ్రామాన్ని తెదేపా నాయకులు సందర్శించారు. గ్రామంలో నాగమల్లేశ్వరరావు నాయుడు అనే వ్యక్తి సోమవారం రాత్రి గుండెపోటుకు గురై మృతి చెందారు. సంఘటన విషయం తెలుసుకున్న తెదేపా మండల కన్వీనర్ ప్రసాద్, మాజీ సర్పంచ్ కాకర్ల రవీంద్రారెడ్డి, సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు వెంకటరమణారెడ్డి, తదితరులు మృతుడి భౌతికరాయంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీ నర్సారెడ్డి, బాబా తదితరులు పాల్గొన్నారు.

## స్మృతి పథంలో నీలకంఠాపురం కావేరప్ప



**మడకశిర ఫిబ్రవరి 24 సీమ వార్త:** ఆదర్శవంతమైన జీవితం.. క్రమశిక్షణతో కూడిన నడక అందరినీ ఆప్యాయంగా పలకరించే గొప్ప మనసు వెరసి శ్రీ నీలకంఠాపురం కావేరప్ప. వారి 24వ వర్ధంతి మంగళవారం సందర్భంగా, నీలకంఠాపురంలోని వారి సమాధి వద్ద మాజీ మంత్రి, సిడబ్ల్యుసి సభ్యులు శ్రీ రఘువీరా రెడ్డి వారి కుటుంబ సభ్యులు భక్తిశ్రద్ధలతో పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కావేరప్ప వేసిన పునాది, వారు నేర్పిన నైతిక విలువలే నేడు రఘువీరా రెడ్డి రాజకీయ , సామాజిక ప్రస్థానానికి దిక్సూచి. "నిజాయితీగా బతకడం, కష్టాల్లో ఉన్నవారికి తోడుగా నిలవడం" అనే వారి సందేశాన్ని తూచా తప్పకుండా పాటిస్తూ, ఆయన ఆశయ సాధనలో కుటుంబం ముందుకు సాగుతోంది. "మనుషులు దూరమైనా.. వారు వదిలి వెళ్ళిన జ్ఞాపకాలు, ఆశయాలు చిరకాలం వర్ధిల్లుతాయి." ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ.. శతకోటి ప్రణామాల తెలియజేసినట్లు వారు తెలిపారు.

## హెల్మెట్ ధరించండి... ప్రాణాలు కాపాడుకోండి.







**పెనుకొండ ఫిబ్రవరి 24 సీమవార్త.** హెల్మెట్ ధరించి ప్రాణాలు కాపాడుకోవాలని డిఎస్పీ నర్సింగప్ప తెలియజేశారు. మంగళవారం పట్టణంలోని 44వ నంబర్ జాతీయ రహదారి పై జంక్షన్ వద్ద మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ తో కలిసి ద్విచక్ర వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తప్పక హెల్మెట్ ధరించి ప్రాణాలు కాపాడుకోవాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ పై అవగాహన కల్పించి 15 హెల్మెట్లను ద్విచక్ర వాహనదారులకు అందజేశారు. అనంతరం లైసెన్స్ లేని వాహనదారులకు అపరాద రుసుం విధించారు. కార్యక్రమంలో సీఐ రాఘవన్,ఎస్సైలు వెంకటేశ్వర్లు, రమేష్ బాబు తదితర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కళావైభవంల కార్యక్రమంలో ఓనకే ఓబవ్వ పాత్రలో ఆకట్టుకున్న చిన్నారి అరియా ప్రదర్శన



**బళ్లారి, ఫిబ్రవరి 24 సీమవార్త:** నగరంలోని దొడ్డనగౌడ థియేటర్‌లో బళ్లారి జిల్లా కళాకారుల సంఘం నిర్వహించిన కళా వైభవం 2026 కార్యక్రమంలో ప్రీ-ప్రైమరీ పాఠశాల విద్యార్థిని అరియా జి తన ప్రతిభను ప్రదర్శించడానికి వీర యోధురాలి వేషధారణలో ఇలా కనిపించింది. చిత్రదుర్గ చారిత్రక కోటకు సంబంధించి ఉన్న చరిత్రలో పాలేగాళ్ళ పాలనలో మొగల్ సైనిక దుండగులు అక్రమంగా చొరబడి చిత్రదుర్గం కోటను చుట్టుముట్టి అందులోకి ప్రవేశించేందుకు ప్రయత్నిస్తుండగా ఓబవ్వ అనే వీరనారి కోటను కాపలా కాస్తున్న సైనికుడైన తన భర్తకు భోజనం పెట్టింది. అదే సమయంలో కోట గోడకు రంధ్రం చేసి లోనికి వస్తున్న ముస్లిం సైనికుల్ని గమనించింది. తన భర్తకు చెప్పకుండానే తన చేతికి దొరికిన రోకలి బండతో కోటలోకి ఒక్కొక్కరుగా ప్రవేశిస్తున్న 30 మందికి పైగా దుండగుల తలలు పగలగొట్టి హతమార్చింది. నేటికీ వీరనారి ఓబవ్వ చరిత్రను కథలుగా చెప్పుకుంటారు. కర్ణాటకలో ఆమె జయంతిని ఘనంగా ఆచరిస్తారు. ఓనకే అంటే తెలుగులో రోకలి అని పిలుస్తారు.ఓబవ్వ పేరు కూడా చరిత్రలో ఒనకే ఓబవ్వ గా స్థిరపడింది.

## జూదరులు అరెస్ట్.



**పెనుకొండ ఫిబ్రవరి 24 సీమవార్త:** మండల పరిధిలోని మరువపల్లి సమీపంలో జూదం ఆడుతున్న 5 మందిని మంగళవారం అరెస్టు చేసినట్లు ఎస్సై రవికుమార్ తెలిపారు.ఆయన తెలిపిన వివరాల మేరకు తమకు రాబడిన సమాచారం మేరకు మరువపల్లి గ్రామ శివార్ల వద్ద కంపచెట్ల లో జూదం ఆడుతున్న 5 మందిని ఆరెస్ట్ చేసి వారి వద్ద నున్న రూ.16,120 లు స్వాధీనం చేసుకుని సీజ్ చేసినట్లు తెలిపారు.

## రంజాన్ ఇఫ్తార్ విందులో పాల్గొన్న యువనేత గుమ్మనూరు ఈశ్వర్ .



**గుత్తి. ఫిబ్రవరి 24. సీమ వార్త:** గుత్తి పట్టణంలోనీ ఖాజా బందె నవాజ్ కట్ట వద్ద రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ముస్లిం సోదరులకు స్థానిక టిడిపి నాయకులు చికెన్ సీను యాదవ్ ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందుకు గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తనయుడు గుత్తి యువనేత గుమ్మనూరు ఈశ్వర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. గుత్తి



ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు చికెన్ శీనా యాదవ్ రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ముస్లిం సోదరీ సోదరీమణులకు విందు ఏర్పాటు చేయడం జరిగినది. యువనేత గుమ్మనూరు ఈశ్వర్ మాట్లాడుతూ రంజాన్ పవిత్ర మైన నెలలో ముస్లిం సోదర సోదరీమణుల కు విందు ఏర్పాటు చేయడం చాలా సంతోషకరంగా ఉందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి నాయకులు మహమ్మద్ షఫీ గుత్తి మండలం మరియు పట్టణ కూటమి నాయకులు కార్యకర్తలు అనుబంధ కమిటీ సభ్యులు అనుబంధ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## రిలే దీక్షలకు జిల్లా సిఐటియు నాయకుల




**గుత్తి. ఫిబ్రవరి.24. సీమ వార్త:** పెండింగ్లో ఉన్న అంగన్వాడి వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు ఆధ్వర్యంలో నిరాహార దీక్షలకు రాష్ట్ర కమిటీ పిలుపు లో భాగంగా రెండవ రోజు గుత్తి పట్టణం ఐసిడిఎస్ కార్యాలయం దగ్గర దీక్షలు సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఆర్ వి నాయుడు సిఐటియు మండల కార్యదర్శి నిర్మల తదితరులు దీక్షా శిబిరాన్ని సందర్శించి వారి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీ వర్కర్ల సమస్యలు పరిష్కారం కోసం జరిగే రిలే దీక్షలకు మద్దతు ఇస్తూన్నట్లు నాయకులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్వి నాయుడు మాట్లాడుతూ అంగన్వాడీ వర్కర్లకు అండ్ హెల్పర్లకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని వారి డిమాండ్లు పరిష్కారం అయ్యేవరకు పోరాటాలకు సంపూర్ణ మద్దతు ఇస్తామని తెలియజేశారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీ వర్కర్ల సమస్యలు పరిష్కరించకపోతే చలో విజయవాడ కార్యక్రమానికి అందరూ కదిలి రావాలని తెలిపారు. గత ప్రభుత్వంలో అంగన్వాడీ వర్కర్లు 42 రోజులపాటు సమ్మె నిర్వహిస్తున్నప్పుడు తెలుగుదేశం ప్రభుత్వం మేము వస్తే మీ సమస్యలు పరిష్కరిస్తామని సమ్మె టెంట్ల దగ్గర హామీలు ఇవ్వడం జరిగింది అన్నారు మరి ఇప్పుడు ఎందుకు అంగన్వాడి వర్కర్ల సమస్యలు పరిష్కరించలేకపోతున్నారు .వారి డిమాండ్లు నెరవేర్చలేక పోతున్నారో ప్రభుత్వమే సమాధానం ఇవ్వాలని తెలిపారు. ఇప్పటికైనా అంగన్వాడీ వర్కర్ల సమస్యల పరిష్కరించకపోతే రాబోవు దినాల్లో ఉద్యమాలు పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు సిఐటియు మండల కార్యదర్శి వి నిర్మల. మహిళా సంఘం మండల కార్యదర్శి రేణుక. వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు

## జనాన్ని జన సైన్యంలో కలుపుదాం...

# జనసేనలో పండుగ కల చేద్దాం.

.... సభ్యత్వ నమోదు కార్యక్రమంలో... జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి





**పుట్టపర్తి డెస్క్ ( కర్నూలు ) ఫిబ్రవరి 24 సీమ వార్త.** జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి కర్నూలు పార్లమెంట్‌కు జనసేన ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమానికి పరిశీలకులుగా విచ్చేసి ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో ప్రసంగించిన అనంతరం కర్నూలు జిల్లా ఇన్‌చార్జులు, పి.ఓ.సి.లు, స్టేట్ డైరెక్టర్లు, కార్పొరేషన్ డైరెక్టర్లు, క్రియాశీలక సభ్యత్వ సాధక్‌లతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కర్నూలు ఇన్‌చార్జ్ చింతా సురేష్ బాబుతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ చిలకం మధుసూదన రెడ్డి గారు మాట్లాడుతూ జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఐదవ విడత క్రియాశీలక సభ్యత్వ కార్యక్రమం ఈనెల 26వ తేదీన ప్రారంభమవుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి నియోజకవర్గంలో వేలాది సంఖ్యలో సభ్యత్వాలు నమోదు చేసి గ్రామ, గ్రామాలకు ఈ కార్యక్రమాన్ని తీసుకెళ్లి పండగ వాతావరణం నెలకొల్పాలని పిలుపునిచ్చారు. కార్యకర్తల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని సభ్యత్వ రుసుమును రూ.500 నుండి రూ.400కు తగ్గించినట్లు తెలిపారు. అలాగే ప్రతి నియోజకవర్గం నుండి 70 నుండి 100 మంది క్రియాశీలక సభ్యత్వ సాధక్‌ల జాబితాను కేంద్ర కార్యాలయానికి పంపించాలని సూచించారు. ఈ సభ్యత్వం చేయించుకోవడం వలన సభ్యులకు 5 లక్షల రూపాయలు ప్రమాద జీవిత భీమా సౌకర్యం మరియు 50 వేల రూపాయలు ప్రమాద బీమా సౌకర్యం కల్పించడం జరుగుతుందని అలాగే పార్టీ పోరాటానికి మరింత బలాన్ని చేకూర్చేలా కొత్తవారిని ప్రభావితం చేసి పార్టీలోకి ఆహ్వానిస్తూ సభ్యత్వాలు చేయించే వారిని సాధక్ లుగా పవన్ కళ్యాణ్ నామకరణం చేశారని తెలియజేశారు. అదేవిధంగా కర్నూలు పార్లమెంట్ పరిధిలోని 7 నియోజకవర్గాల ముఖ్య నాయకులతో ప్రత్యేకంగా సమీక్షా సమావేశాలు నిర్వహించి కార్యాచరణపై సమగ్రంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మిగనూరు ఇన్చార్జ్, శ్రీశైలం దేవస్థానం బోర్డు మెంబర్ రేఖ గౌడ్, ఆదోని ఇంచార్జ్ మల్లప్ప, మంత్రాలయం ఇంచార్జ్ లక్ష్మణ్, మరియు తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## మైనారిటీల పథకాల గురించి

# అవగాహన కల్పించే చర్యలు చేపట్టండి

జిల్లా అల్పసంఖ్యాకుల అభివృద్ధి పరిశీలన సభలో రాజ్యసభ సభ్యుడు డా. సయ్యద్ నాసిర్ హుస్సేన్






**బళ్లారి, ఫిబ్రవరి 24 సీమ,వార్త:** రాజ్యసభ సభ్యుడు డాక్టర్ సయ్యద్ నాసిర్ హుస్సేన్ మైనారిటీ వర్గాలకు కేంద్ర, రాష్ట్ర నిధులతో అమలు చేస్తున్న పథకాల గురించి సమాజంలోని ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. మంగళవారం నగరంలోని కొత్త జిల్లా పరిపాలన భవనంలోని ఆడిటోరియంలో నిర్వహించిన జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ప్రధానమంత్రి కొత్త 15 ఆచరణ కార్యక్రమం పురోగతి సమీక్షా సమావేశానికి ఆయన అధ్యక్షత వహించి మాట్లాడారు.

జిల్లాలోని అల్పసంఖత వర్గాలకు చెందిన ప్రజల కో సం చేపట్టిన పథకాలను జాబితా చేయాలని ,వాటిని వారికి లబ్ధి చేకూరేలా తగిన ప్రచారం చేయాలి. దీనివల్ల వర్గాల ప్రజలు సౌకర్యాలను పొందేందుకు ముందుకు వస్తారని ఆయన మైనారిటీ అభివృద్ధి సంస్థ జిల్లా మేనేజర్‌ను ఆదేశించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మైనారిటీల అభివృద్ధి కోసం ప్రధానమంత్రి కొత్త 15-పాయింట్ల కార్యక్రమం కింద పథకాలను అమలు చేశాయి. వాటిని క్షేత్ర స్థాయిలో పరిపూర్ణంగా అమలు చేయాలి. కానీ వర్గాలలో సమాచారం లేకపోవడం గమనార్హం. అందువల్ల, మైనారిటీ సంక్షేమ శాఖ అధికారులు వివిధ శాఖలు అందించే లబ్ధిదారుల ఆధారిత మరియు సమాజ ఆధారిత పథకాల గురించి అర్హులైన మైనారిటీలను చేరుకోవడానికి సమాచార కేంద్రం ద్వారా ప్రజల్లో అవగాహన కల్పించాలని ఆయన అన్నారు. వివిధ విభాగాలలో మైనారిటీలకు అందుబాటులో ఉన్న సౌకర్యాలు మరియు పథకాలలో పురోగతి సాధించాలి. గుర్తించదగిన ప్రధాన విషయం ఏమిటంటే లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోవడం లేదు. ఏదైనా పథకం కింద రుణ సౌకర్యం పొందడానికి బ్యాంకుకు సమర్పించాల్సిన పత్రాల గురించి లబ్ధిదారునికి తెలియజేయబడదు మరియు అధికారులు మార్గదర్శకత్వం అందించరు. దీని నుండి అతను పథకాన్ని ఎలా పొందగలడు? అందువల్ల, అనుబంధ పత్రాల సమర్పణకు సంబంధించి అవసరమైన ఆదేశాలు ఇవ్వాలని లేదా అధికారి బ్యాంకుతో సమన్వయంతో పనిచేయాలని ఆయన అన్నారు.అన్ని శాఖలు నిర్దేశించిన లక్ష్యాలను సాధించడం ద్వారా ప్రధానమంత్రి కొత్త 15-పాయింట్ల కార్యక్రమాన్ని అమలు చేయాలని ఆయన సూచించారు. అధికారులు మైనారిటీలకు సౌకర్యాలు అందించడంపై దృష్టి పెట్టాలి. ప్రతి పౌరుడికి అన్ని పథకాల గురించి సమాచారం అందేలా అధికారులు పనిచేయాలని ఆయన అన్నారు.

నగరంలో వక్ఫ్ ఆస్తులను స్వాధీనం చేసుకున్న కేసు వెలుగులోకి వచ్చింది, కానీ ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదు; రాజ్యసభ సభ్యుడు డాక్టర్ సయ్యద్ నాసిర్ హుస్సేన్ జిల్లా వక్ఫ్ కార్యాలయ అధికారిని సంబంధిత సమాచారం మరియు పత్రాలన్నింటినీ వెంటనే తనిఖీ చేసి సమర్పించాలని ఆదేశించారు. జిల్లాధికారి నాగేంద్ర ప్రసాద్ కె. మాట్లాడుతూ, అధికారులు తమ శాఖల ప్రణాళికలు, సౌకర్యాలు మరియు భౌతిక-ఆర్థిక లక్ష్యాల గురించి సమావేశానికి నిర్దిష్ట మరియు అనుబంధ సమాచారాన్ని అందించాలని అన్నారు. జిల్లా పంచాయతీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మహమ్మద్ హారిస్ సుమేర్, జెడ్పీ డిప్యూటీ సెక్రటరీ శశికాంత్ శివపురే, మైనారిటీ సంక్షేమ శాఖ జిల్లా అధికారి రాజు, కర్ణాటక మైనారిటీ అభివృద్ధి సంస్థ జిల్లా మేనేజర్ మెహబూబ్, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు మరియు ఇతరులు సమావేశంలో పాల్గొన్నారు.

# బాంబు బెదిరింపులు...పుట్టపర్తిలో హై అలర్ట్

– జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో ముమ్మర తనిఖీలు





**జిల్లా బ్యూరో పుట్టపర్తి ఫిబ్రవరి24 (సీమవార్త) :-** బాంబు బెదిరింపు మెయిల్ నేపథ్యంలో శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తిలోని జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో పోలీసులు హై అలర్ట్ ప్రకటించి ముమ్మర తనిఖీలు చేపట్టారు. మంగళవారం రమీజా హుస్సేన్ పేరుతో పంపిన అనుమానాస్పద మెయిల్‌లో కోర్టుకు బాంబు బెదిరింపులు ఉన్నట్లు సమాచారం అందడంతో అధికారులు వెంటనే అప్రమత్తమయ్యారు. దేశ విదేశాల నుంచి భక్తులు తరలివచ్చే ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రంగా ఉన్న పుట్టపర్తిలో భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ప్రాంగణంలో డాగ్ స్క్వాడ్, మెటల్ డిటెక్టర్ల సహాయంతో పోలీసులు అణువణువు గాలించారు. పుట్టపర్తి డీఎస్పీ విజయ్ కుమార్ స్వయంగా అక్కడికి చేరుకుని కోర్టు ఆవరణతో పాటు పరిసర ప్రాంతాల్లో తనిఖీలు పర్యవేక్షించారు.ఈ సందర్భంగా డీఎస్పీ విజయ్ కుమార్ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో, కొన్ని నకిలీ మెయిల్ ఐడీల ద్వారా రాష్ట్రాన్ని లక్ష్యంగా చేసుకుని తీవ్రవాద సంస్థల నుంచి బెదిరింపులు వచ్చినట్లు సమాచారం ఉందన్నారు. ముఖ్యంగా లిబరేషన్ టైగర్స్ ఆఫ్ తమిళ్ ఈలం పేరును ఉపయోగించి వచ్చిన మెయిల్స్‌ను పోలీసులు తీవ్రంగా పరిగణించి క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారని తెలిపారు. తనిఖీల్లో ఎటువంటి అనుమానాస్పద వస్తువులు కనిపించలేదని స్పష్టం చేశారు. పుట్టపర్తి కోర్టు జడ్జి ముజీబ్ పసపల సయ్యద్ మాట్లాడుతూ మంగళవారం ఉదయం సుమారు 11:30 గంటలకు బెదిరింపు మెయిల్ అందిందన్నారు. నకిలీ ఐడీలతో కోర్టులకు బెదిరింపులు వచ్చిన నేపథ్యంలో పోలీసులు వెంటనే స్పందించి సమగ్ర తనిఖీలు నిర్వహించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు.

## జనంలో ఉద్యమం లా... జనసేన “ఉద్యమి “...!!

-మొదటిపేజీ తరువాయి

బోయగడ్డ బ్రహ్మయ్య, పట్టణ ఉపాధ్యక్షుడు వెంకటపతి నాయుడు, మండల ప్రధాన కార్యదర్శి గోరంట్ల నాగయ్య రాయల్, మండల ఉపాధ్యక్షుడు మిద్దె ఓబులేష్, షాషావలి గులాబీ, ధనంజయ, జింక హేమంత్, ఆముదాల రమేష్, మురళి నాయక్, రంగా ఫీల్డ్ అసిస్టెంట్, సుంకన్న, రవి ప్రకాష్, జిల్లా కార్యక్రమాల నిర్వహణ కమిటీ సభ్యుడు పవర్ శేఖర్, గుంతకల్ నియోజకవర్గ చిరంజీవి యువత అధ్యక్షుడు పాండు కుమార్, ఆటో రామకృష్ణ, కథల వీధి అంజి, సుబ్బయ్య, విజయ్ కుమార్, గిరిధర్ తదితరులు పాల్గొన్నారు.



# ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల నిర్వహణకు జిల్లాలో ఏర్పాట్లు పూర్తి





**సిద్దిపేట** : ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల నిర్వహణకు జిల్లాలో ఏర్పాట్లు పూర్తయ్యాయని జిల్లా కలెక్టర్ కె.హైమావతి తెలిపారు. నేటి నుండి ఏప్రిల్ 18వ వరకు నిర్వహించనున్న ఇంటర్మీడియట్ పరీక్షల ఏర్పాట్లపై మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు సంబంధిత శాఖలో ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు మరియు జిల్లా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ అధికారులతో సమీక్షించి తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ. జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో మొదటి సంవత్సరం విద్యార్థులు 9946 మంది మరియు రెండో సంవత్సరం విద్యార్థులు 10089 మంది మొత్తం 20035 మంది పరీక్షలకు హాజరుకానుండగా 42 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లాలో ఎలాంటి ఆవంచనీయ సంఘటన జరగకుండా ఇంటర్మీడియట్ పరీక్షలను పగడ్బందీగా నిర్వహిస్తామని తెలియజేశారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖల జిల్లా అధికారులతో మాట్లాడుతూ. నేటి నుంచి వచ్చే నెల మార్చి 18వ వరకు ఉదయం 9.00 గంటల నుంచి మధ్యాహ్నం 12.00 గంటల వరకు ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, పరీక్షలు ఉదయం 9.00 గంటల నుంచి మధ్యాహ్నం 12.00 గంటల వరకు నిర్వహిస్తారని వివరించారు. పరీక్షా కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పించాలని, ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా పరీక్షలు సజావుగా కొనసాగేలా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని అన్నారు. ముఖ్యంగా పరీక్షలు సమయంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగకుండా, నిరంతరం విద్యుత్ సరఫరాకు చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులకు ఆదేశించారు, అలాగే పరీక్ష కేంద్రాల వద్ద ఉచిత వైద్య శిభిరాలను ఏర్పాటు చేసి, తగినన్ని మందులు నిల్వ పెట్టాలని వైద్య అధికారులకు సూచించారు, అవసరమైన పోలీసు బందోబస్త్ ఏర్పాటు చేయాలని పోలీస్ శాఖను, పరీక్షా కేంద్రాల వద్ద 163 బి ఎన్ఎస్ సెక్షన్ ఏర్పాటు చేయాలని, అలాగే పరీక్షలు కేంద్రాల సమీపంలో జిరాక్స్ షాపులను మూసి ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు, వేసవి దృష్టిలో పెట్టుకుని నాణ్యమైన త్రాగునీరు సమకూర్చి, కేంద్రాల పరసర ప్రాంతాల్లో పారిశుద్య కార్యక్రమాలు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు, పరీక్ష సమయానికి విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు చేరుకునేలా ఆర్టీసీ బస్సులు నడపాలని, పరీక్ష కేంద్రంలోకి ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులు, మొబైల్ ఫోన్లను అనుమతించరాదని ఆదేశించారు. అలాగే విద్యార్దులు నిర్ధేశించిన సమయంలోపు పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు చేరుకోవాలని కలెక్టర్ సూచించారు. అలాగే పరీక్షల సమయంలో విద్యార్దులు మానసికంగా ఒత్తిడికి గురైతే, ఒత్తిడిని తట్టుకొని ప్రశాంతంగా పరీక్షలు వ్రాసేవిధంగా టేలి మానస్ నెం: 14416 కి ఫోన్ చేస్తే నిపునులు కౌన్సిలింగ్ ల ఇస్తారన్నారు విద్యార్దులు సమస్యలను నివృత్తి చేసుకోనుటకు కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నెం: 9949330191 కి ఫోన్ చేయవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో శిక్షణ ఐపిఎస్ ఆయేషా ఫాతిమా, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి రవీందర్ రెడ్డి, డీఈవో శ్రీనివాస్ రెడ్డి, డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ ధనరాజ్, డిపిఓ రవీందర్, ఆర్టీసీ, రవాణా తదితర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఫీజు రీఎంబర్స్మెంట్ మీద స్పందించకపోతే విద్యార్థి లోకం తిరగబడుతుంది

## కాంగ్రెస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగిన ఈటల




**హైదరాబాద్** : ఫీజు రీఎంబర్స్మెంట్ రాలేదని విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటున్నా రేవంత్ రెడ్డి సర్కార్కు చీమకుట్టినట్టు కూడా లేదని మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ విమ్మర్శించారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో జరిగిన అఖిలపక్ష విద్యార్థి సంఘాలు, మేధావులు, ఎస్సీ ఎస్టీ సంఘాల విస్తృతస్థాయి సమావేశానికి ఆయన హాజరై ప్రసంగించారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగిన ఈటల.రేవంత్ రెడ్డిది బండరాయి లాంటి ప్రభుత్వం.మానవత్వం లేని ప్రభుత్వం. మనిషైతే ప్రాణం విలువ తెలుస్తుంది.భూములు అమ్మి డబ్బులు డిల్లీకి పంపిస్తున్నాడు.కేసీఆర్ లెక్కనే ఈ సీఎం చుట్టూ కూడా ల్యాండ్ మాఫియా తయారయ్యింది. పేరుకే ప్రజాస్వామ్యం తప్ప పవర్ అంతా సెంట్రలైజ్ అయిపోయింది. హైడ్రా భూమాఫియాకు కొమ్ము కాస్తుంది.చట్టం చట్టబండలై బాసుల ఆదేశాల మేరకే పనులు జరుగుతున్నాయి. దేనికైనా హద్దు పద్దు ఉంటుందన్నారు.గతంలో మాలాంటి ఇందిరా పార్క్ దగ్గర ధర్నాలో మాట్లాడితే ఆ సమస్యకు పరిష్కారం దొరుకుతుందని ధర్నా చేసేవారు కొంత సంతోషపడేవారు. అసెంబ్లీ సమావేశాలు జరిగేటప్పుడు ఈ సమస్య పరిష్కరించండి అని వినతి పత్రాలు ఇచ్చేవారు. కానీ ఇప్పుడు ధర్నాలలో అఖిలపక్ష నాయకులు మాట్లాడినా, సభలో ప్రతిపక్ష నాయకులు సమస్యలు లేవనెత్తినా ప్రభుత్వానికి చీమకుట్టినట్టుగా లేదు అనడానికి సజీవ సాక్ష్యం ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు. మీరు స్పందించకపోతే తెలంగాణ సమాజం తిరగబడుతుందని హెచ్చరిస్తున్నాను. ఫీజురెంబర్స్ మెంట్ బకాయిలు అనేవి కొద్ది మంది కాలేజీ యాజమాన్యాల సమస్య కాదు లక్షల మంది తల్లిదండ్రుల వేదన. ఫీజు కట్టలేదని కాలేజీలో అవమానం ఎదుర్కొని ఆత్మహత్యలు చేసుకున్న వారి దీన గాధ ఇది. మనిషి అనేటువంటి వాడికి తెలుస్తుంది ప్రాణం విలువ, బాధ అంటే ఏమిటి అని. ఈ ప్రభుత్వం మానవత్వం కోల్పోయి బండరాయి లెక్క మారింది. ఎన్నికల్లో హామీలు ఇస్తున్నప్పుడు నేను ఇన్ని డబ్బులు ఎక్కడి నుంచి తీసుకొస్తారు అని ప్రశ్నించాను.. ఆరోజు ఆయనకే తెలివి ఉందా మాకు లేదా అని దబాయించారు.హైదరాబాదులో తునక భూమి అమ్మితే వేలకోట్ల రూపాయలు వస్తాయి వచ్చిన హామీలను అమలు చేస్తానన్న వ్యక్తి రేవంత్ రెడ్డి. వచ్చి రెండు సంవత్సరాలు దాటింది.తునకలు అమ్ముకుంటున్నారు.. ప్రభుత్వంలో ఉన్నట్టుగానే ఈ ముఖ్యమంత్రి చుట్టూ కూడా ల్యాండ్ బ్రోకర్లు, ల్యాండ్ మాఫియా తయారయ్యారు.ఎల్లమ్మబండలో ఉన్న ప్రభుత్వ భూమి ప్రైవేట్ భూమి అని సుప్రీంకోర్టులో నెగ్గింది అంటేనే వారితో ఈ ప్రభుత్వం ఎంతగా కొల్యూడ్ అయిందో అర్థమవుతుంది. దాని విలువ 7వేల కోట్లు.ఫీజు రీయింబర్స్మెంట్ ఇచ్చేది 9 వేల కోట్లు.. ఎల్లమ్మ బండ భూమి అమ్మితే వచ్చేది 7వేల కోట్లు. నిజంగా ముఖ్యమంత్రి దమ్ముంటే ప్రజల పట్ల ప్రేమ ఉంటే నిజంగా సమస్యలు పరిష్కరించాలని ఉంటే ఎందుకు ఈ భూమిని బ్రోకర్లకు కట్టబెడుతున్నాడో సమాధానం చెప్పాలి. హైడ్రా వస్తే పేదల భూములు ఇల్లు పార్కులు కాపాడుతారు అనుకున్నాం ల్యాండ్ మాఫియా గుండెల్లో రైళ్లు పరిగెడతాయని అనుకున్నాం, కానే హైడ్రా ఈ ల్యాండ్ బ్రోకర్లకు అండగా నిలుస్తుంది. గాజుల రామారంలో దగ్గర సర్వేనెంబర్ ఏడులో 300 ఎకరాల భూమిలో 40 గజాల్లో గుడిసెలు వేసుకుంటే వాటిని కూలగొట్టారు కానీ ల్యాండ్ మాఫియా చేతిలో ఉన్న భూమిని మాత్రం ముట్టలేదు.పేదల ఇల్లు కూలగొట్టి 15 వేల కోట్ల రూపాయల విలువగల భూమిని కాపాడామని ప్రకటన ఇచ్చుకోవడం నిస్సిగ్గుగా ఉంది. 5వేల కోట్ల పెట్టి గాంధీ విగ్రహాలు పెడతాను, లక్షన్నర కోట్లు పెట్టి మూసి ప్రక్షాళన చేస్తానని ముఖ్యమంత్రి చెప్తున్నారు..అభ్యంతరం లేదు కానీ మా పిల్లల ఆత్మహత్యలు ఆపి, మా పిల్లలకు దూరమవుతున్న విద్య అందించిన తర్వాత మీ ఇష్టం వచ్చినట్టు చేసుకోండి. చీఫ్ సెక్రటరీ స్థాయి అధికారి ఫైనాన్స్ సెక్రెటరీలు మా చేతిలో కూడా ఏమీ లేదుని చేతులెత్తేస్తున్నారు. పేరుకే ప్రజాస్వామ్యం తప్ప పవర్ అంతా సెంట్రలైజ్ అయిపోయింది. ముఖ్యమంత్రి కార్యాలయం ఆర్థిక మంత్రి చెప్పితే తప్ప బిల్లులు రాని పరిస్థితి ఉంది. ఈ రాష్ట్రం ఎటువైపు పోతుందో అర్థం చేసుకోవాలి. రిటైర్డ్ ఉద్యోగులకు వారు దాచుకున్న బెనిఫిట్స్ అందడం లేదు. కాంట్రాక్టు పని చేసిన వారు బిల్లులు రాక ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. కానీ బిల్లుల కోసం బ్రోకరిజం చేసే వాళ్ళు మాత్రం కోట్లకు పడగలెత్తుతున్నారు. డబ్బులు సంపాదించాలి కేంద్ర పార్టీకి పంపించాలి అనే జెండా తప్ప మరోటి లేదు. పిల్లి కళ్ళు మూసుకొని పాలు తాగినట్లుగా మీరు పనులు చేస్తున్నారు కానీ మీరు చేస్తున్నవన్నీ లెక్క రాసి పెడుతున్నాము. సందర్భం వచ్చినప్పుడు తెలంగాణ సమాజం సత్తా చూపిస్తుంది. దేనికైనా హద్దు పద్దు ఉంటుంది.. తెలంగాణ సమాజానికి మాయ చేయడం రాదు బరిగిసి కొట్లాడుతుంది. పాతబకాయిలు అని తప్పించుకుంటున్నారు పాత బకాయిలు ఉన్న ఇళ్ల బిల్లు, కరెంటు బిల్లు, నల్లాబిల్లును వసూలు చేయడం లేదా ? బకాయిలు ఎట్లా వసూలు చేసుకుంటున్నారో గతంలో ఉన్న బకాయిలను కూడా చెల్లించాలని జ్ఞానం మీ ప్రభుత్వానికి లేదా ? అధికారులారా మీరు బానిసలు లెక్క పనిచేయకండి. వాళ్లకంటే సోయి లేదు, ఐఏఎస్ అధికారులు మీరేనా చెప్పండి. మంచి పోస్టింగుల కోసం వాళ్ల దగ్గర బానిస లెక్క మారటం జుగుప్సాకరంగా ఉంది. తెలంగాణలో సామాన్య ప్రజలకు దిక్కు మొక్కు లేకుండా పోయింది. చట్టం చట్టబండలై బాసుల ఆదేశాల మేరకే పనులు జరుగుతున్నాయి. స్వామిబద్ధంగా న్యాయబద్ధంగా ధర్మపద్ధంగా పాలన జరగడం లేదు. ఇది మంచిది కాదు. తెలంగాణ తెచ్చుకుంది ఇందుకోసం కాదు. తెలంగాణ తెచ్చుకుంది ఆకలి కేకలు లేని ఆత్మహత్యలు లేని సమాజం కోసం. తెలంగాణ ప్రజలారా కొంతమంది సంఘాలు నాయకులు మాట్లాడినంత మాత్రాన ఈ సమస్య పరిష్కారం కాదు. మీరు కన్నెర్ర చేస్తేనే పరిష్కారం అవుతుంది. కర్రు కాల్చి వాత పెట్టే స్థాయికి రాకపోతే వీరు మారరు. ప్రజల కన్నీళ్లు పెడుతున్నప్పుడు రాజకీయ పార్టీలు కూడా బయటకు వచ్చి ప్రజల అవసరాల కోసం కోట్లాడాలని పిలుపు నిచ్చారు.. మీరు చేస్తున్న ఈ ఉద్యమానికి నా సంపూర్ణ మద్దతు ఉంటుందనీ ఈటల రాజేందర్ అన్నారు.

## గాంధీ విగ్రహం వద్దు

**హైదరాబాద్** : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టులో భాగంగా బాపూఘాట్ వద్ద ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన మహాత్మాగాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలన్న నిర్ణయం ఇప్పుడు సరికొత్త చర్చకు దారితీసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం భారీ వ్యయంతో 'గాంధీ సరోవర్' ప్రాజెక్టును నిర్మించి, అక్కడ గాంధేయవాద కేంద్రాన్ని నెలకొల్పాలని ప్రణాళికలు సిద్ధం చేసింది. అయితే, ఈ భారీ విగ్రహ ఏర్పాటుపై స్వయంగా గాంధీజీ మునిమనుమడు తుషార్ గాంధీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేయడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. విగ్రహాల ఏర్పాటు కంటే ప్రజల ప్రాథమిక అవసరాలకే ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన ప్రభుత్వానికి హితవు పలికారు. ఈ ప్రాజెక్టుపై తన నిరసనను వ్యక్తం చేస్తూ, విగ్రహాల కోసం కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని ఖర్చు చేయడం ఏమాత్రం సమర్థనీయం కాదని తుషార్ గాంధీ అభిప్రాయపడ్డారు. దేశంలో విగ్రహాల సంస్కృతి పెరిగిపోతోందని ఆవేదన వ్యక్తం చేస్తూ, ఆ నిధులను విద్యాసంస్థలు, వైద్య సౌకర్యాల మెరుగుదల కోసం కేటాయిస్తే అది నిజమైన గాంధేయవాదం అవుతుందని ఆయన స్పష్టం చేశారు. బాపూ ఆశయాలను విగ్రహాల రూపంలో కాకుండా, సామాన్య ప్రజల సంక్షేమంలో ప్రతిబింబించేలా చూడాలని ముఖ్యమంత్రికి సూచించారు. తాను వ్యక్తిగతంగా విగ్రహాల ప్రతిష్టకు వ్యతిరేకమని చెబుతూ, ప్రభుత్వం తన నిర్ణయాన్ని పునరాలోచించుకోవాలని కోరారు. మరోవైపు, ఈ ప్రాజెక్టు కోసం లంగర్ హౌస్ పరిసరాల్లో జరుగుతున్న భూసేకరణ ప్రక్రియ స్థానిక ప్రజల్లో ఆందోళన కలిగిస్తోంది. తమ నివాసాలను కోల్పోతామనే భయం ఒకవైపు, పర్యావరణ అనుమతులు లేకుండా పనులు మొదలుపెడుతున్నారనే విమర్శలు మరోవైపు వినిపిస్తున్నాయి. అయితే, ప్రభుత్వం మాత్రం ఇది కేవలం పర్యాటక ప్రాజెక్టు మాత్రమే కాదని, మూసీ నదిని ప్రక్షాళన చేసి హైదరాబాద్ రూపురేఖలను మార్చే ప్రక్రియలో ఇదొక కీలక భాగమని సమర్థించుకుంటోంది.

## పనుల కోసం....పవన్ వద్దకు పరిటాల సునీత.

అనంతపురం డిస్క్ ఫిబ్రవరి 24 సీమ వార్త.

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ తో రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత భేటి అయ్యారు. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో ఆమె పవన్ కళ్యాణ్ ఛాంబర్ లో ప్రత్యేకంగా భేటి అయ్యారు. తమ నియోజకవర్గంలో తాగునీరు, రోడ్ల సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రం అందజేశారు. వేసవి కాలం మొదలైన నేపథ్యంలో నియోజకవర్గంలో తాగునీటి సమస్య తీవ్రంగా మారనుందని.. దీని వలన గ్రామస్థులు ఇబ్బందులు పడే అవకాశం ఉందన్నారు. కొన్ని గ్రామ పంచాయతీల్లో అత్యవసర నీటి సరఫరా పనులను అమలు చేయడం కోసం సీపీడబ్ల్యూఎస్ కు నిధులు మంజూరు చేయాలని కోరారు. అనంతపురము రూరల్ మండలములోని 27 గ్రామాలకు, మరియు ఆత్మకూరు మండలములోని 25 గ్రామాలకు ఇస్తున్న సమగ్ర సురక్షిత మంచినీటి పథకం ఇంతవరకు సత్యసాయి నీటి పథకంపై ఆధారపడి ఉందన్నారు. పథకం ఏర్పాటు చేసి 30 సంవత్సరాలైనా.. ఇప్పటికీ అంతరాయాలు కొనసాగుతున్నాయన్నారు. ఈ 52 గ్రామాలకు గాను రూ.50కోట్లు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే అనంతపురము రూరల్ మండలంలోని 12గ్రామాలకు, రాప్తాడు మండలంలోని 26 గ్రామాలకు ఇంత వరకు సరైన నీటి సౌకర్యం లేక తాగునీటికి ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. అనంతపురం రూరల్ ప్రాంతాల్లో సమ్మర్ స్టోరేజి ట్యాంకును, పైపు లైనుల మరమ్మత్తులు చేయడంతో పాటు 2ఎం.ఎల్.డి. స్లో సాండ్ (ూూ) ఫిల్టర్ల స్థానంలో 6ఎంఎల్.డి. రాపిడ్ సాండ్ ఫిల్టర్లను ఏర్పాటు చేయాలన్నారు. ఇందుకు రూ.55కోట్ల అవసరం ఉంటుందన్నారు. శ్రీ సత్యసాయి జిల్లా పరిధిలోని రామగిరి, కనగానపల్లి, చెన్నేకొత్తపల్లి మండలాల్లో అన్ని గ్రామాలకు తాగునీటి అవసరాలకు గొల్లపల్లి రిజర్వాయర్ నుండి సీపీడబ్ల్యూఎస్ పథకం నిర్మాణానికి రూ.180 కోట్లు మంజూరు చేయాలని కోరారు. దీంతో పాటు రామగిరి, కనగానపల్లి, సీ.కే.పల్లి, రాప్తాడు, ఆత్మకూరు మండలాల్లోని కొన్ని గ్రామాల్లో రోడ్లు చాలా దయనీయ స్థితిలో ఉన్నాయన్నారు. దీని వలన చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇక్కడ రోడ్ల పునర్నిర్మాణం కోసం రూ.11.50 కోట్లు రూపాయలు అవసరం ఉన్నందున నిధులు మంజూరు చేయాలని కోరారు. దీనిపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సానుకూలంగా స్పందించారు. తాగునీటి అవసరాలు తీర్చే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే ఆత్మకూరు, అనంతపురం రూరల్ మండలాలలో జలజీవన్ మిషన్ క్రింద చేస్తున్న పనులకు సంబంధించిన బిల్లులతో పాటు ఈ రూ.11.50కోట్ల రోడ్డు పనులకు అనుమతులు మంజూరు చేస్తానని, గతంలో అడిగిన రోడ్డు పనులను వెంటనే ప్రారంభించవచ్చని హామీ ఇచ్చారు.

**అభివృద్ధి పనులు, సమస్యల పై మంత్రులను కలిసిన ఎమ్మెల్యే సునీత**

రాప్తాడు నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనులు, అలాగే సమస్యలపై ఎమ్మెల్యే పరిటాల సునీత పలువురు మంత్రులను కలిసి వినతి పత్రాలు అందజేశారు. అసెంబ్లీ లాబీలోనే మంత్రి నారా లోకేష్ ని కలిసి ఆత్మకూరు మండల కేంద్రంలోని జూనియర్ కళాశాలకు ఆడిటోరియం, కాంపౌండ్ వాల్ నిర్మాణం కోసం రూ.60లక్షల నిధులు కేటాయించాలని కోరారు. ఆత్మకూరు మండలంలో ఎస్సీ ఎస్టీ జనాభా ఎక్కువగా ఉండటం వలన ూూూ= స్కూల్ మంజూరు చేయాలని, ఫైనాన్స్ డిపార్ట్మెంట్లో పెండింగ్ లో ఉన్న నసనకోటలో ఎంజేపీ బాలికల గురుకుల జూనియర్ కాలేజీ ఫైల్ క్లియర్ చేయాలని కోరారు. రామగిరి మండల కేంద్రంలో జూనియర్ కళాశాల కోసం హాస్టల్ మంజూరు చేసి భవన నిర్మాణానికి రూ.2.50 కోట్ల నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. మరో మంత్రి మండ్లి రాంప్రసాద్ రెడ్డిని కలిసి కనగానపల్లి, చెన్నేకొత్తపల్లి మండల కేంద్రాల్లో అసంపూర్తిగా ఉన్న స్పోర్ట్స్ స్టేడియంలను పూర్తి చేయడానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. ఆత్మకూరు మండలంలో నూతన స్టేడియం నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. మంత్రి జనార్దన్ రెడ్డిని కలిసి అనంతపురం బైపాస్ - కనగానపల్లి రోడ్డుకు రూ.30కోట్లు, కనగానపల్లి-చిగరచెట్టు రోడ్డుకు రూ.20కోట్లు, ధర్మవరం-కళ్యాణదుర్గం రోడ్డులకు రూ.22కోట్లు, అనంతపురం-చిగిచెర్ల రోడ్డుకు రూ.18కోట్లు మంజూరు చేయాలని కోరారు. దీనిపై మంత్రులు సానుకూలంగా స్పందించారు. అధికారులతో మాట్లాడి సంబంధిత పనులకు నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.

## జనగణన పకడ్బందీగా జరగాలి..!!

**జన గణన ,సన్నాహక శిక్షణా కార్యక్రమం .**

**....పాల్గొన్న... జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్.**

**పుట్టపర్తి ఫిబ్రవరి 24 సీమ వార్త.** శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి మండలం బీడుపల్లిలోని సంస్కృతి స్కూల్ ఆఫ్ ఇంజనీరింగ్లో జనగణన (జవఅంబం) --2027 ప్రక్రియపై మూడు రోజుల పాటు రాష్ట్ర స్థాయి శిక్షణ కార్యక్రమం మంగళవారం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం. మౌర్య భరద్వాజ్ , డీఆర్వో , జిల్లా ఉన్నతాధికారులు, పాల్గొన్నారు. ఫిబ్రవరి 24 నుండి 26 వరకు మూడు రోజుల పాటు ఈ శిక్షణ కొనసాగుతుందనీ. జిల్లాలోని ఆర్డీఓలు, మున్సిపల్ కమిషనర్లు, తహశీల్దార్లు, ఎంపీడీఓలు, ఏఎస్ఓఏలు, టీపీఓలు , కంప్యూటర్ ఆపరేటర్లు ఈ శిక్షణలో పాల్గొన్నారు.రాబోయే జనగణనను పకడ్బందీగా నిర్వహించడం, డేటా సేకరణలో సాంకేతికత వినియోగం, క్షేత్రస్థాయి విధుల్లో తప్పులు దొర్లకుండా అధికారులకు పూర్తి అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ, జనగణన ప్రక్రియలో డేటా సేకరణ అత్యంత కీలకమని, అధికారులు సమన్వయంతో పనిచేసి ఈ ప్రక్రియను విజయవంతం చేయాలని దిశానిర్దేశం చేశారు.

## ఇంటర్, 10వ తరగతి పరీక్షలను పకడిబందిగా నిర్వహించాలి

**సీఎస్ కె.రామ కృష్ణ రావు**

నేటి నుంచి మార్చి 18 వరకు ఇంటర్ థియరీ పరీక్షల నిర్వహణపరీక్షా కేంద్రాలకు 5 నిమిషాలు ఆలస్యమైనా అనుమతి.ప్రతి పరీక్షా కేంద్రం వద్ద పారా మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండాలి.పరీక్షా సమయానుకూలంగా ఆర్టీసీ బస్సులు నడపాలి10వ తరగతి, ఇంటర్ పరీక్షల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీఎస్.. ఇంటర్ పరీక్షలను రాష్ట్రంలో కట్టుదిట్టంగా నిర్వహించాలని సి.ఎస్.కె. రామకృష్ణారావు సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం సీఎస్ కె.రామ కృష్ణ రావు ఇంటర్, పదవ తరగతి పరీక్షల నిర్వహణపై అన్ని జిల్లాల కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎస్ కె.రామ కృష్ణ రావు మాట్లాడుతూ. నేటి నుంచి మార్చి 18 వరకు జరిగే ఇంటర్ పరీక్షల నిర్వహణకు కట్టు దిట్టమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. పరీక్షా కేంద్రాలకు 5 నిమిషాలు ఆలస్యమైనా విద్యార్థులను అనుమతించాలని స్పష్టం చేశారు. పరీక్ష కేంద్రాలకు ఎవరికీ సెల్ ఫోన్ తీసుకుని రావడానికి అనుమతి లేదని, సీసీ కెమెరాల సమక్షంలోనే ప్రశ్నాపత్రాలు సీల్ ఓపెన్ చేయాలని అన్నారు. పరీక్ష కేంద్రాలకు వచ్చే ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా చెక్ చేయాలని అన్నారు. పరీక్ష కేంద్రాలకు ప్రవేశద్వారం వద్ద ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా చెక్ చేసే వ్యవస్థ ఏర్పాటు చేయాలని అన్నారు. పరీక్షల నిర్వహణకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని,పరీక్ష కేంద్రాల వద్ద నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు పరీక్ష హాల్స్ లో త్రాగు నీరు అందించాలని, అవసరమైన మౌళిక సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు.పరీక్షల నేపథ్యంలో విద్యార్థుల సౌకర్యార్థం రవాణా కోసం పరీక్షకు సకాలంలో హాజరయ్యే విధంగా అనుకూలంగా ఆర్టీసీ బస్సులు పరీక్షా కేంద్రాల రూట్ లలో స్పెషల్ బస్సులు నడపాలని అన్నారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లు, కనీస మందులతో పారా మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో పారిశుద్ధ్య నిర్వహణ స్థానిక సంస్థలు పర్యవేక్షించాలని ఆయన సూచించారు.